నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
గురువారం | ఆగస్టు 29, 2024 | www.navatelangana.com

ఓపెన్ డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభం

- 31 తేదీలోపు ఆన్‌లైన్లో దరఖాస్తు

నవతెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని ఎన్‌టీఆర్ మహిళా డిగ్రీ పీజీ కళాశాలలో డాక్టర్ బీహెర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2024- 2025 సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.ఐటిఐ, ఇంటర్, పాలిటెక్నిక్, ఓపెన్ ఇంటర్ చేసిన అభ్యర్థులు నేరుగా అడ్మిషన్లు తీసుకోవచ్చని తెలిపారు.ఈనెల 31 తేదీలోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని స్టడీ సెంటర్లో ఫీజు చెల్లించాలని వారు తెలిపారు. సెకండ్, థర్డ్ ఇయర్ చదువుతున్న వారు కూడా ఫీజు చెల్లించాలని తెలిపారు.

కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ సిబ్బందిని పర్మనెంట్ చేయాలి

- తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ సిబ్బందిని పర్మనెంట్ చేయాలని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి అన్నారు.బుధవారం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న ఒప్పంద పొరుగు సేవల ఉద్యోగుల విస్తృత స్థాయి ఉమ్మడి సమావేశం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సమావేశం మందిరంలో నిర్వహించారు.ఈ సమావేశంలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎం,మధుసూదన్ రెడ్డి,కాంట్రాక్ట్‌వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ అధ్యక్షులు బి.చెన్నయ్య, వివిధ విభాగాల కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులు విజయ్ రఘురాం,నరసింహ,శ్రీనివాసులు,రంగన్న,కృష్ణ,యాదయ్య,యుగంధర్ రెడ్డి,యాదగిరి, చంద్రకళ,పద్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

తప్పులు లేకుండా ఎల్ఆర్ఎస్ ప్రక్రియను నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



నవతెలంగాణ- మహబూబ్ నగర్

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎలాంటి తప్పులు లేకుండా సక్రమంగా ఎల్ఆర్ఎస్ ప్రక్రియను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె మహబూబ్ నగర్ జిల్లా ,భూత్పూర్ మున్సిపల్ పరిధిలో నిర్వహిస్తున్న ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పరిశీలించారు.మున్సిపల్ పరిధిలో ఎల్ఆర్ఎస్ ప్రక్రియ నిర్వహించేందుకు ఏర్పాటుచేసిన రెవెన్యూ మున్సిపల్, నీటిపారుదల శాఖ బృందంతో ఆమె కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ వెనుక వైపు ఉన్న స్థలంలో నిర్వహిస్తున్న ఎల్ఆర్ఎస్ ప్రక్రియను తనిఖీ చేశారు. ఎల్ఆర్ఎస్ బృందంతో ఆమె మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ ఎలా చేస్తున్నారని? వారు చేస్తున్న ప్రక్రియను తనిఖీ చేశారు. అంతేకాక ఎల్ఆర్ఎస్‌కై వచ్చిన దరఖాస్తులపై మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్లతో ఆరా తీశారు. రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ లో భాగంగా సర్వే నంబర్ , భూమి విస్తీర్ణం,ఇప్పటివరకు ఎంత చేశారు? చేసిన వివరాలు కరెక్టా కాదా అన్న వివరాలను తనిఖీ చేశారు. అలాగే నీటిపారుదల శాఖ అధికారులతో ఆమె మాట్లాడుతూ మొత్తం ప్రక్రియ ప్రభుత్వం రూపొందించిన నియమ నిబంధనలు ప్రకారమే జరగాలని చెప్పారు. మున్సిపాలిటీలో ఎల్ఆర్ఎస్ ప్రక్రియ సవ్యంగా నిర్వహిస్తుండడం పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయను సందర్శించారు. పాఠశాలలోని కిచెన్, స్టోర్ రూమ్ ను, అలాగే విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత ,హాస్టల్ ,టాయిలెట్స్, ఆట స్థలాన్ని అన్నిటిని తనిఖీ చేశారు. పాఠశాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం పెట్టాలన్నారు.అంతేకాక విద్యార్థుల ఆరోగ్యం పట్ల, విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రిన్సిపాల్ కు,ఉపాధ్యాయులకు సూచించారు.భూత్పూర్ మున్సిపల్ కమిషనర్ సురేందర్ రెడ్డి, భూత్పూర్ తహసీల్దార్ యూపీ రాజు, కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ ప్రశాంతి, ఇరిగేషన్ అధికారులు, తదితరులు ఉన్నారు

ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ను రద్దు చేయాలి



నవతెలంగాణ-మహబూబ్ నగర్

ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఎల్ఆర్ఎస్ ను పూర్తిగా రద్దు చేయాలని జిల్లా రియల్ ఎస్టేట్ మార్కెటింగ్ అసోసియేషన్ జాయింట్ కమిటీ నాయకులు విజ్ఞప్తి చేశారు. బుధవారం అన్ని సంఘాలు కలిపి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని సంఘాలు కలిపి మహబూబ్ నగర్ రియల్ ఎస్టేట్ జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర అధ్యక్షులు అన్సార్ హుస్సేన్ తెలిపారు. జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్గా మహమ్మద్ అహమద్ అలీ, అసోసియేట్ చైర్మన్ గా మొహమ్మద్ హైదర్ అలీ, కన్వీనర్లుగా బాబు నాయక్, చందు యాదవ్, రవికిరణ్, కృష్ణయ్య, వైస్ చైర్మన్లుగా శివారెడ్డి ఆంజనేయులు, వెంకటేష్ గౌడ్, ప్రవీణ్ కుమార్ , రియాజుద్దీన్, హరి బాబు, కిరణ్ కుమార్, కోర్ స్పోర్ట్స్ పర్సన్ గా రమేష్, కమిటీ సభ్యులు సలహాదారులు కో కన్వీనర్లు దాదాపు 55 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు అన్సార్ హుస్సేన్ మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల క్రితం గత ప్రభుత్వము పంచాయతి లేఔట్స్ పై విధించిన అంక్షల వల్ల ఎందరో సామాన్య ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుత ప్రభుత్వం లో ఉన్న రేవంత్ రెడ్డ, సహచర మంత్రులు బట్టి విక్రమార్క గారు పొంగులేటి శ్రీనివాస్, సీతక్క, ఉత్తంకుమార్ రెడ్డి ఎన్నికల ముందు ఎల్ఆర్ఎస్ రద్దు చేస్తా మంటూ ప్రచారం నిర్వహించిన విషయం గుర్తు చేశారు.తదనంతరం కొత్తగా ఎన్నికైన సభ్యులను రాష్ట్ర అధ్యక్షులు అన్సార్ హుస్సేన్ సన్మాని ంచారు. తధాంతరం అందరూ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ సంధ్యారాణిని ,జిల్లా కలెక్టర్‌ని కలిసి వినతి పత్రం అందజేశారు.

ఐకెపీ- వీవోఏలకు రూ. 26 వేలు వేతనం అమలు చేయాలి

నవ తెలంగాణ మహబూబ్ నగర్

జిల్లాలో పనిచేస్తున్న ఐకేపీ -వీవోఏ లకు 25 వేల వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ ఐకెపి- వీవోఏ ఉద్యోగుల సంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ధర్నాకు ముఖ్య అతిథులుగా సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, వీవోఏల సంఘం జిల్లా కార్యదర్శి ఏ రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వాస్య బేగం లు మాట్లాడుతూ కనీస వేతనం 26,000 అమలు చేయాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, 10 లక్షల సాధారణ భీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలన్నారు.గ్రామ సంఘం ఇవ్వాల్సిన 3000 తక్షణం ఇవ్వాలన్నారు. జీవో నెంబర్ 58 సవరించి వీవోఏలకు మూడు నెలల రెన్యువల్ పద్ధతిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.గ్రామ సంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతినెల వేతనాలు వీవోఏలకు వ్యక్తిగత ఖాతాలకు చెల్లించాలన్నారు. స్వయం సహాయక సంఘం వీవో లైవ్ మీటింగులు రద్దు చేయాలని, గ్రామ సంఘానికి బకాయి ఉన్న శ్రీ నిధిని ఇన్సెంటివ్ వెంటనే చెల్లించాలన్నారు. అర్హులైన వీవోలను సీసీలుగా పదోన్నతి కల్పించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఐకెపి వివో ఏ ళ్లకు ఒకే రకమైన యూనిఫామ్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ ఏవో శంకర్‌కి వినతి పత్రం సమర్పించారు. అనంతరం డిఆర్డిఏ ఏపీడి జోజయ్యకి వినతిపత్రం ఇచ్చిన వాటిపై చర్చించి, త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.ఇందులో ఆంజనేయులు, వెంకటయ్య, రమాదేవి ,సరిత, ధర్మానాయక్, దేవమని ,మల్లేష్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.



ఆన్‌లైన్‌లో ఆపరేషన్..?

- ఫార్మసిస్టులు లేకుండానే మందుల దుఖానాల నిర్వహణ
- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న డ్రగ్స్ మాఫియా
- రాష్ట్రంలో పక్కదారి పడుతున్న ఫార్మారంగం
- అమెరికాలో ఫార్మసిస్టు.. తెలంగాణలో మెడికల్ షాపు
- ఫార్మసిస్టులు లేకుండానే మందుల విక్రయాలు
- అధికారులు అండదండలతోనే అక్రమ దందాలు..



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో వైద్య ఫార్మ రంగం ప్రజల ప్రాణాలతో చెలగాటం అడుతోంది.వీడియోల ద్వారా ఆపరేషన్లు సెల్‌పోన్‌ద్వారా తెలుసొకొని మందులను ఇస్తున్నారు. ప్రిస్కిప్షన్ ఇచ్చినా మందులను గుర్తించలేని వారు దుఖానాలతో మందులను విక్రయిస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రియాంక ఆస్పత్రిలో వారం రోజుల క్రితం జరిగిన ఘటన చూస్తే..వైద్యం రంగం పర్యవేక్షణ ఎలా ఉందో మనకు తెలుస్తోంది. నాగర్‌కర్నూల్ పట్టణానికి చెందిన మహిళ కావ్య ప్రసవం కోసం ప్రియాంక ఆస్పత్రికి వచ్చింది.ఆమెది మొదటి కాన్పు. నైపుణ్యం లేని వారు ఆపరేషన్ ద్వారా డెలివరీ చేయడంతో కడుపులో గాయమైయి తీవ్ర రక్త స్రావం అయ్యింది. అయితే వీడియో ద్వారా చూసి డాక్టర్ చికిత్స చేసింది. రక్తస్రావం ఆగకపోవడంతో కావ్య అపస్మారక స్థితిలోకి వెల్లింది. పరిస్థితిని గమనించిన వైద్య సిబ్బంది హుటావుటిన హైదరాబాద్‌కు తరలించగా నాలుగు గంటల ముందే ఆమె చనిపోయిందని హైదరాబాద్‌లో డాక్టర్లు చేప్పారు.దీంతో కుటుంబ సభ్యులు ప్రియాంక ఆస్పత్రి ముందు ఆందోళనకు దిగారు. గతంలోనూ..డాక్టర్ స్థానికంగా లేకున్నా యూట్యుబ్, వీడియో ద్వారా ఆపరేషన్‌ల చేయగా వికటించిన ఘటనలున్నాయన్నారు. జిల్లాలో ఇటువంటి ఘటనలు అనేకం. ఇక మందుల దుఖానాల పరిస్థితులు మరీ దారుణంగా ఉన్నాయి. ఆమెరికాలో పార్మసిస్టు ఉంటాడు. ఇక్కడ దుఖానం ఉంటుంది. డాక్టర్లు మెడిసిన్ రాసినా ఫార్ములా తెలియక పోవడంతో సరైన మందులు ఇవ్వడం లేదన్న విమర్శలు వస్తున్నాయి.తెలంగాణలో మొత్తం ప్రధాన ఆస్పత్రులు 6600లు ఉండగా మహబూబ్‌నగర్ జిల్లాలో 75 వరకు ఉన్నాయి. ఇక ఫార్మసిస్టులు తెలంగాణలో 20 వేల మెడికల్ షాపులు ఉన్నాయి. ఒక లక్ష మంది ఫార్మసిస్టులు ఉన్నారు. మెడికల్ కౌన్సిల్‌లో పేర్లు నమోదు చేసుకున్న వారు 60 వేల మంది అయితే మరో 40 వేల మందికి అధికారికంగా గుర్తింపు లేదు. ఫార్మసిస్టు చేసిన తర్వాత తమ సర్టిఫికట్‌ను నెలకు రెండు వేల నుండి ఐదు వేల వరకు మెడికల్ షాపును ఇస్తారు. నిజమైన ఫార్మసిస్టులు మాత్రం హైదరాబాద్, బెంగ్లూరు, అమెరికా వంటి ప్రాంతాలలో ఉద్యోగాలు చేస్తున్నారు. డాక్టర్లు, ఫార్మసిస్టుల నిర్వాకం వల్ల ప్రతి యేటా వేలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారని పార్మసిస్టు అసోసియేషన్ నాయకులు చెప్పుడం విశేషం.



నిజమైన ఫార్మసిస్టులే మెడికల్ షాపులో ఉన్నారు.

జిల్లాలోమ 300ల మంది ఫార్మసిస్టులు మెడికల్ షాపులు నడుతున్నారు.30 మెడికల్ ఏజెన్సీలున్నాయి. వీరంతా పార్మసీ చేసినవారే. ఎక్కడైనా ఫార్మసిస్టులు లేరని తేలితే చర్యలు తీసుకుంటాం. మీరు వివరాలు చెబితే తక్షణం మెడికల్ షాపులు మూసేలా ఆదేశాలు జారీ చేస్తాం.

లక్ష్మి డ్రగ్ ,ఇనిస్పెక్టర్, వనపర్తి

ఎక్కడో ఉన్న డాక్టర్‌కు వీడియో చూయించి ఆపరేషన్ చేసే దుస్థితి మన దగ్గర ఉంది. అంతేకాదు అమెరికాలో ఫార్మసిస్టు ఉంటాడు.. తెలంగాణలో మెడికల్ షాపు నిర్వహిస్తుంటారు. మందుల గురించి ఏమాత్రం తెలియని వారు నైపుణ్యం లేని వారు మందులను విక్రయిస్తుంటారు. ఎక్స్‌పైర్ అయిన మందులు, అనుబంద మందులు ఇచ్చి ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు. డ్రగ్గ్ ఇన్‌స్పెక్టర్, వైద్య అధికారులు మామూళ్లు తీసుకోవడం వల్ల ఫార్మా రంగం పూర్తిగా పక్కదారి పడుతోంది. పార్మసీ యాక్టులను తుంగలో తొక్కి ప్రజల ప్రాణాలతో చెలగాటం మాడుతున్నారని పలు సంఘాల నాయకులు తెలిపారు

గాలిలో కలుస్తున్న ప్రాణాలు

రాష్ట్రంలో సరైన వైద్యం చేయక, మందులు ఇచ్చే నైపుణ్యం కల్గిన వారు లేక ప్రతి ఏటా వేలాది మంది చనిపోతున్నారు. స్థానికంగా డాక్టర్లు లేకున్నా.. కంపౌండర్లు, సీనియర్ నర్సుల చేత కాన్పులు చేయిస్తున్నారు. దీంతో ఒకోసారి వైద్యం వికటించి ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోంది. పాతకాలంలో గ్రామాలలో ఉండి నాటు వైద్యం చేసే వారిని గుర్తిం కెమిస్ట్ అని సర్టిఫికెట్, డ్రగ్గిస్ట్ అని డి సర్టిపికెట్ ఇచ్చారు. ఇప్పుడు వీరంతా కనుమరుగయ్యారు.ఇప్పుడు ఫార్మసీ చేసిన వారే దుఖానాలు నడపాలన్న నిబంధనలు వచ్చాయి. అయితే మెడికల్ షాపులు నడిపే వారు నిజమైన పార్మసిస్టులు కారు.ఇతరుల దగ్గర సర్టిఫికట్‌లు లీజుకు తీసుకొని దుఖనాలు నడుపుతూ...ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు. 90 శాతం మందల శాపులు నాన్‌ఫార్మసిస్టులే మందులు విక్రియిస్తున్నారు. రోగులకు అవసరం లేని మందుల ఇస్తూ స్లోపాయిజన్‌లాగా ప్రాణాలను హరిస్తున్నారు.

పర్యవేక్షణ ద్వారా ఫార్మసిస్టు మాఫియాను అరికట్టాలి

తెలంగాణలో ఫార్మసిస్టు దందాలో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. నకిలీ ఫార్మసిస్టులు ఇచ్చే స్థిరాయిడ్ వల్ల గుండె నొప్పి వచ్చే ప్రమాదం ఉంది. కిడ్నీలు చెడిపోయి డయాలసిస్ వరకు వస్తోంది. ఇంత ప్రమాదకరమైన చర్యలను అరికట్టాలంటే నిజమైన పార్మసిస్టుల చేత మందుల సరఫరా చేయాలి. ముఖ్యంగా ఆస్పత్రుల నిర్వహణ సైతం నైపుణ్యం లేని వారి చేత చేయించ రాదు. అటువంటి వాటిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

వాకిట అశోక్‌కుమార్,
ఫార్మసిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ

విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలి

వామపక్ష పార్టీల నాయకులు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రాములు, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రామచందర్ అన్నారు. బుధవారం విద్యుత్ చార్జీల పెంపుకు వ్యతిరేకంగా వ్యతిరేకంగా అమరులైన విద్యుత్ పోరాట అమర వీరుల కు తెలంగాణ చౌరస్తాలో 24వ వర్ధంతి సంద ర్భంగా చిత్రపటాలకు పూల మాలలు వేసి నివా ళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.2000 సంవత్సరం ఆగస్టు 28న సీపీఐ(ఎం), సీపీఐ ఎంఎల్ మాస్ లైన్‌లి వామపక్షాల ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ నిర్వహించగా హైదరాబాదు బషీర్ బాగ్ లో అప్పటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కాల్పులు జరిపిందన్నారు.ఈ కాల్పుల్లో రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి లను పొట్టనపెట్టుకుంటున్నారని తెలిపారు. 27 మంది పైన కాల్పులు జరపగా నెలలు తరబడి చికిత్స పొంది నేడు జీవిస్తున్నారని ,చంద్ర బాబు నాయుడు ప్రభుత్వం గుర్రాలతో తొక్కించడం, బాష్ప వాయువు గోళాలు ప్రయో గించడం, రబ్బర్ బుల్లెట్లను వేశారన్నారు. నాటి నుంచి నేటి వరకూ దాదాపు 15 సంవత్స రాల పాటు కరెంటు చార్జీలు ఏ ప్రభుత్వం పెంచలేదన్నారు.నాటి పోరాటం ఫలితంగా విద్యుత్ ప్రవేటీకరణ ఆగిందని అన్నారు. నేడు మళ్లీ ఎన్డీఏ ప్రభుత్వం నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్తు సవరణ చట్టం 2020 తీసుకొచ్చి మొత్తం రైతుల పైన ప్రజల పైన విపరీతమైన భారాలు వేసేందుకు సిద్ధమైందని విమర్శించారు. రైతుల మోటార్లకు మీటర్లు బిగిస్తారని మీటర్లకు చార్జీలు నెలకు రైతులు 3000 నుండి 3500 వరకు చెల్లించాల్సి వస్తుందన్నారు.నేడు గృహ వినియోగదారులు, ఫ్యాక్టరీ యజమానులు, వ్యాపారస్తులకు వాణిజ్య సంస్థలకు మూడు కేటగిరీలుగా స్లాబులు పెట్టి చార్జీలు పెట్టారని, నేడు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు తెలంగాణ ప్రభుత్వం ఇస్తుందన్నారు. నేటి వరకు విద్యుత్తు సమస్త కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి జాబితాలో ఉన్నదని దీన్ని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను ఖాతర్ చేయకుండా ఫెడరల్ వ్యవస్థకు ముప్పు తెచ్చే విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుబి.చంద్రకాంత్,విపద్మ, జిల్లా నాయకులు జి రాజ్ కుమార్, వెంకటయ్య ,భరత్, సురేష్, వర్దగాలన్న, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకుడు వెంకటేష్, గణేష్, బాలు, నరసింహ, హర్షవర్ధన్, శ్రీను పాల్గొన్నారు.

వెల్ఫేర్ బోర్డు నిధులను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దు : సీఐటీయూ



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులను ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వరాదని సీఐటీయూ నాయకులు అన్నారు. తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నాకు ముఖ్య అతిథులుగా భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్దగాలన్న, సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ ,జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తిలు హాజరై ప్రసంగిస్తూ భవన నిర్మాణ కార్మికుల 40 సంవత్సరాల పోరాట ఫలితంగా 2006 యూపీఏ వన్ ప్రభుత్వం లో భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటైందన్నారు. ఈ సంక్షేమ బోర్డు ద్వారా కార్మికుల ప్రమాద బీమా, పెళ్లికానుక, డెలివరీ కానుక, సాధారణ మరణానికి నిధులు అందుతున్నాయని. నేడు బీజేపీ ప్రభుత్వం సంక్షేమ బోర్డును నిర్వీర్యపరచడానికి వెల్ఫేర్ బోర్డులో నిధులను కాజేయడానికి,బోర్డులో నిధులను ఎల్ఐసి కి, ఇతర ప్రైవేటు భీమా సంస్థలకు అప్ప జెప్పాలని ప్రయత్నించడాన్ని ఉపస ంహరించాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిర్మాణ రంగాల్లోని సకల కార్మికులను ఏకం చేసి పోరాడుతామని, కేంద్ర ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. గతంలోనే కేంద్ర ప్రభుత్వం 52,000 కోట్ల రూపాయలను ఇతర వాటికి వాడుకుందన్నారు. మోడీ ప్రభుత్వం కార్మికులకు హక్కులు ఉండరాదని, అభద్రత భావంలో ఉండాలనే భావంతోనే వ్యవహరిస్తుందని, రోజు కూలి 178 గా ఉండాలని నిర్ణయించడం కూడా ఇందులో భాగమేనన్నారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లు తెచ్చి కార్మిక హక్కులను కాలరేస్తుందని వారు తెలిపారు. అనంతరం కలెక్టర్ గేటు దగ్గర ఏవో శంకర్‌కు వినతి పత్రం అందించారు.ఇందులో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పట్టణ అధ్యక్షులు పడాల వెంకటయ్య, సీఐటీయూ పట్టణ కన్వీనర్ రాజ్ కుమార్, నిర్మాణ రంగనాయకులు ఎర్ర వెంకటయ్య, టంకర కృష్ణయ్య ,వరద లక్ష్మయ్య , అరుణ, మల్లమ్మ ,జయమ్మ, సుజాత ,బాలమ్మ, సంతోష ,తులసి, నిర్మల కార్మికులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులు పెంచి, సమయానికి నడపాలి : ఏఐటీయూసీ



నవ తెలంగాణ మహబూబ్ నగర్

ఆర్టీసీ బస్సులు పెంచి, సమయానికి నడపాలని మహబూబ్ నగర్ ఆర్టీసీ డియం సుజాతకి వినతి పత్రం అందజేశారు.బుధవారం పెద్ద వడ్డేమాన్ ప్రధాన రహదారిపై దాదాపు గంట పాటు రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ నేత పి.సురేష్ మాట్లాడుతూ మహబూబ్‌నగర్,వయా,లాల్‌కోట, వడ్డేమాన్, చింతకుంట ,ఆత్మకూర్, రూట్ లో కొత్త బస్సులు, ప్రస్తుత బస్సులు సమయపాలన పాటించాలన్నారు, చింతకుంట వడ్డేమాన్ లాల్ కోట తదితర గ్రామాల ప్రజలు విద్యార్థులు ఉద్యోగులు, ఏఐటీయూసీ నేతలు బుధవారం మహబూబ్ నగర్ ఆర్టీసీ డిఎం సుజాతకి వినతి పత్రాన్ని అందజేశామన్నారు.ఇదే సమస్యపై బుధవారం పెద్ద వడ్డేమాన్ ప్రధాన రహదారిపై దాదాపు గంటపాటు రాస్తారోకో నిర్వహించారు.ఉదయం వేళలో ఆత్మకూరు నుంచి వయా వడ్డేమాన్ మహబూబ్‌నగర్ మీద తిరిగే ఆర్టీసీ బస్సులు ప్రజలకు సరిపడినన్ని లేవని పెట్టిన దీనితో ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి ప్రతిరోజు ఉద్యోగులు విద్యార్థులు ఆస్పత్రి నిమిత్తం రోగులు వందలాది మంది ప్రయాణాలు చేస్తున్నారని తెలిపారు. బస్సులు సరిగా లేకపోవడం చేత నానా తిప్పలు పడాల్సి వస్తుందన్నారు. సమస్యపై ఇప్పటికే స్థానిక అధికారులతో స్థానిక ఎమ్మెల్యే మధు సూదన్ రెడ్డిని కలసి సమస్యను విన్నవించారు .ప్రస్తుతం నడుస్తున్న బస్సులను సమయంలో కొంత చేర్పులు మార్పులు చేసి తాత్కాలికంగా నైన సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో ఎస్.దేవానంద్, కర్ణాకర్, తిమోతి, ఫారుక్ హుస్సేన్, వాకిటి, భూమిక శ్రీదేవి అనసూయ రాధా త్రివంతిక తదితరులు పాల్గొన్నారు.

భాషామృతం



నవ తెలంగాణ మహబూబ్ నగర్

అమృతం అమరం అజరామరం
మాతృభాష ప్రాభవం
సుమధురం సుందరం హృదిలో విరిసే నవనందనం
కలం గళం సంగమం - సాహితీ సమరాంగణ సౌరభం
తెలుగు భాష అనిర్వచనీయ మాధుర్యం
సుగంధ భరిత పరిమళం
పరిపుష్ట నవనవోన్మేష భావాలు
అనంత శతకోటి అన్వేషణలు
భావావేశం ఆవిష్కరించే మాతృభాష మనోభీష్టం
కవికోకిలలు వర్షించే సారస్వత సందోహం
తెలుగు మనోఫలకంపై చెరగని శిలాక్షర సంరంభం
పద్యం గద్యం తెలుగుతల్లి కవలపిల్లలు
కవుల కలం సృష్టించిన అక్షర అక్షౌహిణులు
యోగివేమన జీవన వేదాంతం
ఏకవీర విశ్వనాథ సాహితీ సంద్రం
కవికోకిల గళం పలికిన జీవనసారం
పాపయ్య పుష్పవిలాప కరుణారస తోరణం
శ్రీశ్రీ సాహితీ సమర స్వర్గధామం మరోప్రపంచం
శ్రీనాథ సీసంలోని కమనీయ కవనం
చలం కలం అమృత కలశం
కృష్ణశాస్త్రి ప్రకృతికన్య పరవశం
రౌద్రంలేని కలం కవ్వం చిలికిన
ఆరుద్ర సాహితీ సాఫల్యం
దాశరథి దార్శనిక ధర్మయుద్ధం
సినారే విశ్వంభర అక్షర గవాక్షం
కపిలవాయి, గడియారం పాలమూరు విద్వత్ ప్రభలు
సురవరం మనోజ్ఞ మేధోమధనం
వెరసి వేయి కాంతుల 'తెలుగు' సూర్యోదయం
తెలుగు భాష 'అమ్మ బడి' కమ్మదనం
అమరం సజీవం మాతృభాషామృత
దివ్యత్వం తేజోమయం
(మాతృ భాష దినోత్సవ సందర్భంగా)

కె. లక్ష్మణ్ గౌడ్ -లుంబిని
మహబూబ్ నగర్
9704930509

సీజనల్ వ్యాధులపై కళాజాత



నవతెలంగాణ-మదనాపురం

మండలంలోని అజ్జకోలు గ్రామంలో బుధవారం కళాజాత బృందం సీజనల్ వ్యాధులు బారిన పడకుండా గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక కళాబృందం 75వ మహోత్సవం సందర్భంగా స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో దోమల నివారణ, అంటురోగాలు డెంగ్యూ, చికున్ గునియా, మలేరియా, టైఫాయిడ్, విషయ జ్వరాలపై ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గ్రామస్తులకు పాటల ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాకారులు శ్రీనివాసులు, కృష్ణయ్య, బోనాసిరాజు, శివలింగం, దప్పు నరసింహ, సువర్ణ, రాధ, ఏఎన్ఎంలు యశోద, కొండమ్మ, అంగన్‌వాడీ టీచర్ ఈశ్వరమ్మ, ఆశా కార్యకర్తలు గౌరమ్మ, మౌలాన్‌బీ, జ్యోతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



నవతెలంగాణ- వనపర్తి

వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ద్వారా మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును బుధవారం సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.డి.జబ్బార్ బాధితురాలికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు మండలం పిన్నంచర్ల గ్రామానికి చెందిన మనెమ్మ ఏడాది క్రితం ప్రమాదానికి గురికాగా వైద్య ఖర్చుల కోసం ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ద్వారా ప్రభుత్వానికి విన్నవించింది. దీంతో ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ కింద రూ.31,500 మంజూరు చేయగా ఎమ్మెల్సీ ద్వారా వచ్చిన చెక్కును బాధితురాలికి అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మన్నెమ్మ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, సహకరించిన జబ్బార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను వినియోగంలోకి తేవాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి



హాకీ క్రీడాకారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సురభి

నవతెలంగాణ-వనపర్తి

మేజర్ ధ్యాన్‌చంద్ హాకీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను వినియోగంలోకి తేవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన వనపర్తి పట్టణంలోని బాలుర పాఠశాల వద్ద ఉన్న ధ్యాన్‌చంద్ క్రీడా భవనాన్ని పరిశీలించారు. భవనాన్ని ఎందుకు సద్వినియోగం చేసుకోవడంలేదని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సుధీర్‌రెడ్డిని ప్రశ్నించారు. భవనంలో కొన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని, మరుగుదొడ్లు, బాడ్మింటన్ ఉడన్ కోర్టు, కిటికీ అద్దాలు మరమ్మతు చేయించాలని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అనంతరం హాకీ అకాడమి క్రీడాకారులతో మాట్లాడి అక్కడి వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కు అవసరమైన మౌలిక సదుపాయాలు, క్రీడా సామాగ్రి, ప్రహరీకి అవసరమైన బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని జిల్లా యువజన క్రీడా సంక్షేమాఅధికారిని ఆదేశించారు. అనంతరం ఆయన చిట్యాల జ్యోతిభా పులే బాలుర గురుకుల పాఠశాలను సందర్శించి తరగతి గదులు, ఆహార నిల్వల గదిని పరిశీలించారు. ఫుడ్ కమిటీ మానిటర్‌లతో మాట్లాడి ఆహార పదార్థాల నాణ్యతపై ఆరా తీశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసారు. బాగా చదువుకోవాలని, తల్లి దండ్రులు, పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. కలెక్టర్ వెంట యూత్ వెల్ఫేర్ అధికారి సుధీర్ రెడ్డి, బీసీ సంక్షేమశాఖ అధికారి సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

బిల్లుల కోసం ప్రతిపాదనలు ఇవ్వాలి

వనపర్తి రూరల్: పనులు పూర్తైన అమ్మ ఆదర్శ పాఠశాల బిల్లుల కోసం ప్రతిపాదనలు ఇవ్వాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 333 పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల కింద పనులు చేపట్టినట్లు తెలిపారు. దాదాపు అన్ని పూర్తి అయ్యాయని వాటికి సంబంధించిన బిల్లులు చెల్లించేందుకు ఎంపీలు ఇవ్వాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. చిన్నచిన్న పనులు ఎక్కడైనా పెండింగ్లో ఉంటే వారంలో పూర్తి చేయాలని ఆదేశించారు. సెప్టెంబర్ 5 లోగా పేమెంట్ ప్రక్రియ పూర్తి అయ్యే విధగా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, పంచాయతీ రాజ్ ఈఈ మల్లయ్య, రోడ్లు భవనాల శాఖ కార్యాలయ నిర్వాహక ఇంజినీర్ దేశ్యనాయక్, టీఎస్ ఈడబ్ల్యూ ఐడిసి కార్యనిర్వాక ఇంజినీర్ శ్రీనివాస్, డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

అమరుల ఆశయాలను కొనసాగించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్
- బషీర్‌బాగ్ అమరులకు ఘననివాళి



వనపర్తిలో రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామిల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

నవతెలంగాణ-వనపర్తి

విద్యుత్ అమరవీరుల ఆశయాలను కొనసాగించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్ అన్నారు. బుధవారం సీపీఎం వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్‌చౌక్‌లో విద్యుత్ అమరవీరుల 24వ వర్ధంతి నిర్వహించారు. పట్టణ కార్యదర్శి డి.కురుమయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎండీ.జబ్బార్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు హాజరై బషీర్బాగ్ కాల్పుల్లో అమరవీరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామిల చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2000 సంవత్సరం ఆగస్టు 28న సీపీఎం వామపక్షాల ఆధ్వర్యంలో విద్యుత్ చార్జీలను తగ్గించాలంటూ చలో అసెంబ్లీ కార్యక్రం నిర్వహించగా హైదరాబాదులోని బషీర్‌భాగ్‌లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కాల్పులు జరుపగా రామకృష్ణ, విష్ణు వర్ధన్ రెడ్డి, బాలస్వామి అమరులుకాగా ఎంతో మంది గాయపడ్డారన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం గుర్రాలతో తొక్కించడం, భాష్పవాయు గోళాలు ప్రయోగించడం, రబ్బర్ బుల్లెట్లను పేల్చడం, అనంతరం బుల్లెట్లతో కాల్చి చంపడం జరిగిందని విమర్శించారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, విద్యుత్తు ప్రైవేటీకరణ ఆపాలని, పెద్ద ఎత్తున 100 రోజులపాటు సీపీఎం వామపక్ష ఆధ్వర్యంలో పోరాటం సమరశీలంగా జరిగిందన్నారు. చివరి దశలో కాంగ్రెస్ కలిసి వచ్చి బషీర్‌బాగ్ కార్యక్రమంలో పాల్గొన్నారని అన్నారు. నాటి నుంచి దాదాపు 15 సంవత్సరాల పాటు కరెంటు చార్జీలు పెరగలేదన్నారు. విద్యుత్ ప్రైవేటీకరణ ఆగిందని అన్నారు. నేడు మళ్లీ నరేంద్ర మోడీ ప్రధానమంత్రి నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం విద్యుత్ సవరణ చట్టం 2020 తీసుకొచ్చి మొత్తం రైతుల పైన, ప్రజల పైన విపరీతమైన భారాలు వేసేందుకు సిద్ధమైందని తెలిపారు. రైతుల మోటార్లకు మీటర్లు బిగిస్తారని మీటర్లకు చార్జీలు నెలకు రైతులు 3,000 నుండి 3,500 వరకు చెల్లించాల్సి వస్తుందని, నేడు గృహ వినియోగదారులు, ఫ్యాక్టరీ యజమానులు, వ్యాపారస్తులకు వాణిజ్య సంస్థలకు మూడు కేటగిరీలుగా స్లాబులు పెట్టి చార్జీలు పెట్టారన్నారు. నేడు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు తెలంగాణ ప్రభుత్వం ఇస్తుందని, ఇవి ఏమీ లేకుండా ఒకటే స్లాబు పెట్టి పెట్టుబడు దారులకు, వాణిజ్య వ్యాపారులకు, కుటుంబ వినియోగదారులకు అందరికీ ఒకటే స్లాబ్ పెట్టి దోపిడీ చేసేందుకు ప్రైవేటు సంస్థలకు విద్యుత్తును అప్పగించేందుకు సబ్ కాంట్రాక్ట్ లైసెన్సు పద్ధతి తీసుకొచ్చి రాష్ట్ర ప్రభుత్వాలకు ఎలాంటి అధికారం లేకుండా బారాలు మోపేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైందని చెప్పారు. నేటి వరకు విద్యుత్తు సమస్య కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి జాబితాలో ఉన్నదని, దీన్ని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను ఖాతర్ చేయకుండా ఫెడరల్ వ్యవస్థకు ముప్పు తెచ్చే విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్తు అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ ప్రవేటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్తు సవరణ చట్టాన్ని రద్దు చేసేంతవరకు పోరాటమే విద్యుత్ అమరవీరులకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు వనగంటి నాగేశ్వర్, పట్టణ కమిటీ సభ్యులు గంధం మదన్, పరమేశ్వర చారి, రమేష్, పట్టణ నాయకులు గంధం గట్టయ్య, బీసన్న, ఎం.మన్యం, నందిమల్ల రాములు, రత్నయ్య, బాల పీరు, శ్రీనివాసులు, డి.బాల రాజు, జి.మన్యం, దేవరాజు, ఎల్లయ్య, ఈ.పురుషోత్తం తది తరులు పాల్గొన్నారు.



మదనాపురంలో నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

ఆత్మకూరులో...

ఆత్మకూరు: ఆత్మకూరు మండల కేంద్రంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ అమరవీరులకు ఘ నంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం మం డల కార్యదర్శి ఎస్.రాజు మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు తగ్గించాలంటూ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టగా టీడీపీ ప్రభుత్వం పాశవికంగా జరిపిన కాల్పులకు ఎదురొడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామి, రామకృష్ణ ప్రాణాలర్పించారన్నారు. వారిపోరాట ఫలితంగా పాలకులు ఇప్పటివరకు విద్యుత్ చార్జీలు పెంచలేదన్నారు. వారి స్ఫూర్తితో యువత ఉద్యమాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు రవి, ఇస్మాయిల్, దేవదానం, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మదనాపురంలో..

మదనాపురం: బషీర్‌బాగ్ కాల్పుల్లో అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామికి సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి వెంకట్ రాములు మాట్లాడుతూ 2000 ఆగస్టు 28న పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలంటూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో అసెంబ్లీముట్టడి చేపట్టగా అప్పటి టీడీపీ ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా ప్రజా పోరాటంపై లాఠీచార్జి, రబ్బర్ బుల్లెట్లు బాష్పవాయువు గుండ్లను ప్రయోగించిందన్నారు. ఆకాల్పుల్లో రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామి అమరులు కాగా ఎంతో మంది గాయపడ్డారన్నారు. అంతటి దుర్మార్గానికి ఒడిగట్టినందుకు టీడీపీ అధికారాన్ని కోల్పోయిందని, ఆ పోరాట ఫలితంగా నేటికీ ఈ రాష్ట్రంలో విద్యుత్ చార్జీ లు పెంచాలంటే పాలకవర్గానికి ధైర్యం లేదన్నారు. ఆ పోరాట ఫలితమే నేటి ఉచిత విద్యుత్ అన్నారు. వీరుల త్యాగం ఎప్పటికీ వృధాకాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం మండల నాయకులు చెన్నయ్య ప్రసాద్, వెంకటేష్, సత్య నారాయణ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

పనులు ఆపేసిన కాంట్రాక్టర్ల లైసెన్స్‌రద్దు చేయాలి

నవతెలంగాణ-మదనాపురం



వినతి పత్రం ఇస్తున్న రాజశేఖర్

టెండర్ల ద్వారా పనులు దక్కించుకొని మధ్యలో పనులు నిలిపి వేసే కాంట్రాక్టర్ల లైసెన్స్ రద్దు చేయాలంటూ వనపర్తి జిల్లా యూత్ నాయకుడు బిట్లి రాజశేఖర్ యాదవ్ బుధవారం జిల్లా పంచాయతీరాజ్ అధికారి మల్లయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌యాదవ్ మాట్లాడుతూ మదనాపురం మండలంలోని నెల్విడి నుంచి నర్సింగపురంతండా వరకు వేసిన రోడ్డు అసంపూర్తిగా వదిలేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా ప్రభుత్వ అండదండలతో నిధులు దుర్వినియోగం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పచెప్పొద్దు

నవతెలంగాణ -వనపర్తి రూరల్

బిల్డింగ్ రంగాన్ని ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పొద్దని భవన నిర్మాణ తాపీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గంధం మదన్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ బుధవారం ఏఎల్ఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నిధులను టెండర్ల ద్వారా ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పడం ద్వారా కార్మికులు నష్టపోతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులను వీధిన పడేసే విధంగా ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు టెండర్లను ఆహ్వా నించిందని ప్రభుత్వం ఈ టెండర్లను వెంటనే విరమించుకోవాలని జిల్లాకు ఏసీఎల్ అధికారిని ఏర్పాటు చేయాలని, ఏఎల్ఓను పర్మినెంట్ అధికారిగా నియమించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కే.వెంకటయ్య, రాబర్ట్, బాలస్వామి, నందిమల్ల రాములు, జిల్లా నా యకులు జి.బాలరాజు, రాములు, జి.రవి, గంధం గుట్టన్న, మన్యం, జి.మన్యం, జి.రత్నయ్య, జి.హనుమంతు, ఈరపొగు మన్యం తది తరులు పాల్గొన్నారు.

నేడు మెగా జాబ్‌మేళా

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉర్దూ మీడియం జూనియర్ కళాశాలలో గురు వారం హెచ్‌టీఎల్ టెక్నాలజీ ఆధ్వర్యంలో మెగా జాబ్ నిర్వహి స్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎర్ర అంజయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2022 -23 -24 విద్యా సంవత్సరంలో బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీ, మరియు ఒకేషనల్ కోర్సుల్లో 75 శాతం మార్కులు ఉన్న విద్యార్థులు జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అల్ప సంఖ్యాక వర్గాల అభ్యున్నతికి కృషి

- జాతీయ మైనార్టీ కమిషన్ సభ్యురాలు సయ్యద్ షహజాదీ



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సయ్యద్ షహజాదీ

నవతెలంగాణ- వనపర్తి రూరల్

అల్ప సంఖ్యాక వర్గాల అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని జాతీయ మైనార్టీ కమిషన్ సభ్యురాలు సయ్యద్ షహజాదీ అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా పర్యటనకు వచ్చిన ఆమె ఐడిఓసి సమావేశ మందిరంలో కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి 15 పాయింట్ ప్రోగ్రాం అమలుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె 15. పాయింట్ ప్రోగ్రాం కింద వనపర్తి జిల్లాలో అల్ప సంఖ్యా క వర్గాల ప్రజలకు అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. మైనార్టీలకు సంబంధించి ఎన్ని పాఠశాలలు ఉన్నాయి, ఎంత మంది విద్యార్థులు ఉన్నారని జిల్లా విద్యా శాఖ అధికారి గోవిందరాజులను అడిగి తెలుసుకున్నారు. షాదీ ముబారక్, నైపుణ్య శిక్షణ, షాదీఖానాల నిర్మాణాలు, ప్రధానమంత్రి జన్ ఆవాస్ యోజన, వక్ఫ్ భూముల వివరాలను ఆర్డీవో పద్మావతిని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మైనార్టీలకు అమలు చేసిన వివిధ పథకాల గురించి ఆర్డీవో వివరించారు. గణపురం మండలంలో 21 ఎకరాలు, ఆత్మకూరులో వక్ఫ్ భూముల అక్రమణాలపై మైనార్టీ పెద్దలు కమిషన్ దృష్టికి తీసుకు రాగా స్పందించిన ఆమె వెంటనే చర్యలు తీసుకోవాలని తాసిల్దార్‌ను ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా లో అల్పసంఖ్యాకవర్గాల అభ్యున్నతి కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందని వివరించారు. ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ జిల్లాలో త్రిపుల్ తలాక్ వంటి కేసులు నమోదు కాలేదని, శాంతి భద్రతల విషయంలో ఎలాంటి సమస్యలు లేవని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంచిత గంగ్వార్, నగేష్, ఆర్డీవోలు, తాసీల్దారులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఒకరిపై ఆధారపడొద్దు

అమ్మాయిలు లక్ష్యంతో చదువుకొని ఒకరిపై ఆధారపడకుండా తమ కాళ్లపై తాము నిలబడాలని జాతీయ మైనార్టీ కమిషన్ సభ్యురాలు సయ్యద్ సహజది అన్నారు. జిల్లా పర్యటనకు వచ్చిన ఆమె మైనారిటీ గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతులు, విద్యార్థుల నమోదును పరిశీలించి విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల భవనం శిథిలావస్థలో ఉందని సాధ్యమైనంత త్వరగా ఇక్కడి నుండి వేరే ప్రాంతానికి మార్చాలని ఆర్ఎల్‌సి కిరణ్‌మైని ఆదేశించారు.

సమస్యలను పరిష్కరించండి

వనపర్తి : జిల్లాలో నెలకొన్న మైనార్టీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జాతీయ మైనార్టీ కమిషన్ సభ్యురాలు షహజా దికి అవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అవాజ్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ.జబ్బార్ మాట్లాడుతూ జిల్లాలో మైనార్టీ బాలబాలికల పాఠశాలలు, కాలేజీలలో వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ట్రిమీస్ స్కూల్, కాలేజ్ విద్యార్థులకు భోజన చార్జీలు పెంచాలన్నారు. పాఠశాలలకు పక్కా భవనాలు మంజూరు, ఖాళీ పోస్టులు భర్తీ చెయ్యాలన్నారు. ముస్లిం మహిళకు కుట్టు మిషన్ సెంటర్లు ఏర్పాటు చెయ్యాలన్నారు. సంభంధిత కార్యాలయాలపై ఉర్దూలో బోర్డ్స్ పెట్టాలన్నారు. మైనార్టీ లకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చెయ్యాలన్నారు. ప్రతి ఇంటి నిర్మాణానికి రూ.15లక్షలు మం జూరు చేయాలన్నారు. మైనార్టీ యువకులకు రెండు లక్షల రూపాయల మైనార్టీ కార్పొరేషన్ ద్వారా లోన్లు మాంజూరు చేయాలన్నారు. వక్ఫ్ ఆస్తులు, శ్మశాన స్థలా లకు రక్షణ కల్పించాలని చాణక్య స్కూల్‌లో మైనార్టీ బాలికలపై దాడులు చేసిన వారిని వెంటనే అరెస్ట్ చెయ్యాలన్నారు. అల్లరి మూకల నుండి రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమములో అవాజ్ జిల్లా అధ్యక్షుడు ఎండీ.మునిరోద్దీన్, అవాజ్ జిల్లా కార్యదర్శి ఖాజా, ఉపాధ్యక్షులు అలహాజ్ గాయాజోద్దీన్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ఐకేపీ వీవోఏల ధర్నా



ధర్నా నిర్వహిస్తున్న ఐకేపీ వీవోఏలు

నవతెలంగాణ- వనపర్తి

రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం ఐకేపీ వీవోఏ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ముందుగా మర్రికుంట పాల కేంద్రం నుంచి ర్యాలీగా వెళ్లి వనపర్తి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షులు వి.వెంకటయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు హాజరై ప్రసం గిస్తూ ఐకెపి వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా వేతనాలు ఇవ్వాలని, ఆన్లైన్ మీటింగ్లు రద్దు చేయాలని, డ్రెస్ కోడ్ అమలు చే యాలని, రాజకీయ కక్షతో తొలగించిన ఐకెపి వివో ఏ లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, ఈఎస్ఐ సౌకర్యం, ప్రమాద బీమా మరియు ఆరోగ్య బీమా కల్పించాలని, ఆత్మకూరు వీవో లకు పెండింగ్‌లో ఉన్న ఐదు నెలల వేతనా లను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్, జిల్లా నాయకులు నందిమల్ల రాములు, ఐకేపీ వీవోఏ ఉద్యోగుల సంఘం కార్యదర్శి ఈశ్వరమ్మ, జిల్లా కోశాధికారి దేవేందర్, జిల్లా ఉపాధ్యక్షులు రాజ గౌడ్, ఈశ్వర్, అలివేల, ధర్మయ్య నరసింహ, రంగన్న, రమేష్, పావని, రాజేశ్వరి, కుర్మయ్య, రాములు, బాలరాజు, అల్లి భాష, తదితరులు పాల్గొన్నారు.



ధర్నాలో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకుడు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
గురువారం | ఆగస్టు 29, 2024 | www.navatelangana.com



మెరుగైన వైద్యమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-కందనూలు

పేద, బడుగు, బలహీన వర్గాలకు కూడా కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణానికి చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో శాశ్వత పథకాలను ప్రవేశపెట్టడం వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయడం ఒక కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తుందన్నారు. ఇప్పటికే అనేక గ్యారెంటీలకు బడ్జెట్‌లో నిధులను మంజూరు చేసిందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను దుర్వినియోగం చేయకుండా సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సునేంద్ర, కావలి శ్రీను, జక్క రాజు, బచ్చన్న యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ నిర్మల, కొండ నాగేష్, మాజీ ఎంపీటీసీ రమణారావు పాల్గొన్నారు.



పెంట్లవెల్లి : ముఖ్యమంత్రి సహాయక నిధి నుంచి సాంస్కృతిక పర్యాటక ఎక్సైజ్ టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చొరవతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం జటప్రోలు గ్రామంలో మాజీ ఎంపీపీ గోవింద్ గౌడ్, భీమ్ రెడ్డి, నాగిరెడ్డిలు బాధితులకు అందించారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-తెలకపల్లి



రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలని కోరుతూ బుధవారం మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల నాయకులు చిటికెల రామకృష్ణ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులు తక్కువ ఉండడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే పరిస్థితిని గమనించి కొత్త బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచి ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు హుస్సేన్, లక్ష్మయ్య, వెంకటయ్య శ్రీశైలం, ముత్యాలు పాల్గొన్నారు.

'పేదలను ఆదుకోవడమే అనిల్ రెడ్డి లక్ష్యం'

నవతెలంగాణ-ఊరుకొండ



ఆపదలో ఉన్న బడుగు బలహీన వర్గాల పేద ప్రజలను ఆదుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్న పేదల పెద్దన్న తలసాని అనిల్ రెడ్డి అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని బొమ్మరాశిపల్లి గ్రామానికి చెందిన మేకల లక్ష్మమ్మ(50) అనారోగ్యంతో మృతి చెందింది. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్‌రెడ్డి స్పందించి బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ తనవంతు సాయంగా రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. అలాగే కాంగ్రెస్ కార్యకర్త మేకల శేఖర్ మాతృమూర్తి మేకల లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నేతలు వంగ సంతోష్ రెడ్డి, కంఠం విజయుడు, కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శేఖర్ గౌడ్, తాడెం ఆంజనేయులు, వెంకటయ్య, మహేష్, సహదేవ్, ఈదమయ్య యాదవ్, పర్వతాలు, శ్రీనివాస్ గౌడ్, ఇటిక్యాల మౌళి, కాటమోని లక్ష్మయ్య పాల్గొన్నారు.

విజయవంతమైన ఆరోగ్య శిబిరం

నవతెలంగాణ-బిజినేపల్లి



మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో బుధవారం రుద్ర హెల్త్ కేర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం విజయవంతమైనట్లు కార్యదర్శి లింగారెడ్డి తెలిపారు. రుద్ర హెల్త్ కేర్ వైద్యులు డాక్టర్ ప్రియాంక, సిబ్బంది ఆధ్వ ర్యంలో గ్రామస్తులకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు. వ్యక్తిగత పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. ఈ ప్రత్యేక శిబిరంలో 360 మంది పైగా గ్రామస్తులు పాల్గొని ఉచిత చికిత్సలు పొందారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సిబ్బంది కెంచే రాజేష్, చిన్న కృష్ణారెడ్డి, హనుమంత్ రెడ్డి, గ్రామ ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జాతీయ మైనారిటీ కమిషన్ మెంబర్‌ని కలిసిన ప్రగతి ఫౌండేషన్ చైర్మన్

నవతెలంగాణ-కందనూలు



పలు ప్రజా, మైనారిటీ, స్వచ్ఛంద సేవా సంస్థల సమస్యలపై మైనారిటీ కమిషన్ మెంబర్ సయ్యద్ షహజాదిను మర్యాదపూర్వకంగా కలిసి పలు ప్రజా సమస్యలకు సంబంధించిన వినతిపత్రాన్ని అందజేశారు. కేంద్ర ప్రభుత్వం మైనారిటీ శాఖ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో ఉండే మహిళలకు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, సవివరంగా వివరించారు. ఈ సందర్భగా మైనారిటీ కమిషన్ మెంబర్ సానుకూలంగా స్పదించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఆరిపుద్దీన్, ప్రతినిధి బృందం పాల్గొన్నారు.

కవితకు బెయిల్ రావడంతో బీఆర్ఎస్ సంబరాలు

నవతెలంగాణ-తిమ్మాజిపేట



మాజీ సీఎం బీఆర్ఎస్ అధినేత కూతురు ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రావడం పట్ల బుధవారం మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద టపాసులు పేల్చి ప్రజలకు మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలం అధ్యక్షులు జోగు ప్రదీప్ మాట్లాడుతూ సరైన ఆధారాలు లేని నేరారోపణలు చేసి 5 నెలల పాటు మా అభిమాన నాయకురాలు కవితను జైలుపాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టులు ధర్మం వైపు మొగ్గు చూపడంతో కవితకు బెయిల్ వచ్చిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. రాజకీయ కక్ష సాధింపుకోసమే కవితపై అనేక ఆరోపణలు చేశారన్నారు. ఎప్పటికైనా న్యాయం గెలుస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్ గౌడ్, కొత్త వెంకటేష్, ఆయుఖాన్, అబ్బసాల్లి వెంకటయ్య, శ్రీనివాస్ రెడ్డి, కాళ్ళ రాజు, సలావుద్దీన్, శ్యామ్ రాజ్, సైపు, జోగు శేఖర్, అభి, సందీప్, నాగేశ్వర్, సాయి, తదితరులు ఉన్నారు.

అనుమతి లేని లేఔట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణకు అవకాశం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-కల్వకుర్తి



అనుమతి లేని లేఔట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ సహాయ కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న అక్రమ లేఔట్లు, ప్లాట్లు క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం మంచి పరిణామమన్నారు. ఈ ప్రక్రియ ద్వారా ప్రభుత్వ భూములకు ఎలాంటి నష్టం కలిగించరాదని కోరారు. ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా సంస్థను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని ప్రజలందరూ స్వాగతిస్తున్నారన్నారు. ఇలాంటి చర్యల ద్వారా ప్రభుత్వానికి ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ భూములకు ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని ఆయన కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, కౌన్సిలర్ గోరేటి శ్రీనివాసులు, బాలు, ఎజాస్, కాంగ్రెస్ నాయకులు మిరియాల శ్రీనివాస్ రెడ్డి, చిన్న రాంరెడ్డి, సంతు యాదవ్, రమాకాంత్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్లు సమన్వయంతో పనిచేయాలి

- కలెక్టర్ బాదావత్ సంతోష్
- టెస్టుల ఫలితాన్ని త్వరగా అందించాలి
- సరిపడ మందులు, టెస్టింగ్ కిట్స్ అందుబాటులో ఉండాలి
- రోగుల సమాచారం పక్కాగా రికార్డు చేయాలి

నవతెలంగాణ-కందనూలు

జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులు సమన్వయంతో పనిచేయాలని, జిల్లాలో సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు, మలేరియా, డెంగ్యూ ప్రబలకుండా వ్యాధుల పటిష్ట నియంత్రణకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, వైద్యులు గట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో వైద్య ఆరోగ్యశాఖపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా జ్వరాలతో ఆస్పత్రులకు వచ్చే ప్రతి ఒక్కరికి రక్త నమూనాల సేకరణ, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించి డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్, డయేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా, మెరుగైన వైద్య సేవలు అందించేలా పర్యవేక్షణ చేయాలన్నారు. జిల్లాలోని అన్ని వసతి గృహాలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో బాలబాలికల ఆరోగ్యలపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ప్రభుత్వాస్పత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలన్నారు. ప్రజలకు వైద్య సేవలో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గురుకుల పాఠశాల, కళాశాలలో సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించాలన్నారు. సీజనల్ వ్యాధుల పరీక్షల ఫలితాలు త్వరగా అందించాలన్నారు. సీజనల్ వ్యాధుల పరీక్షలు ఆలస్యం చేయడం ద్వారా ఆ ప్రాంతంలో వ్యాధి అధికంగా సంక్రమించే ప్రమాదం ఉందన్నారు. పరీక్షల కిట్స్ అన్ని అందుబాటులో ఉండాలని ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తేవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో అత్యవసర సేవలకు వినియోగించే 102, 108 సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. జిల్లాలో అన్ని ఆరోగ్య కేంద్రాల్లో పూర్తిస్థాయిలో వైద్యులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్యశాఖాధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని స్వరాజ్యలక్ష్మి, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



మహిళా ఆర్థిక స్వావలంబన దిశగా మహిళ శక్తి : కలెక్టర్



మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా మహిళా శక్తి ద్వారా కృషి చేయడం జరిగిందని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దేవ సహాయం, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి చిన్న ఓబులేసుతో కలిసి జిల్లా అధికారులు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సీడీపీఓలు, ఎంపీఎంలతో మహిళ శక్తి పథకంపై అవగాహన కల్పించారు. ఈ సమావేశానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహిళా శక్తి పథకం ద్వారా అనేక అవకాశాలు కల్పించిందని, ఈ అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలన్నారు. మహిళలను ఆర్థికంగా మరింత ప్రగతిబాటలో పయనింపజేయాలనే సంకల్పంతో ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. మహిళా శక్తి పథకంలో మైక్రో ఎంటర్ ప్రైజెస్ విభాగంలో అనుభవం ఉన్న మహిళలను పారిశ్రామిక రంగంలో రాణించేలా శిక్షణ అందించడంతోపాటు, వారికి అవసరమైన జిల్లా యంత్రాంగం పూర్తిగా అండగా ఉంటుందన్నారు. అదేవిధంగా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు 14 రకాల రంగాల వ్యాపారాల్లో అభివృద్ధి సాధించే దిశగా అధికార యంత్రాంగం మహిళల ఎంపికతో పాటు వారికి తోడ్పాటు అందించే దిశగా అధికారులకు కృషి చేయాలన్నారు. అందుకు వారికి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి మహిళా సంఘాలకు ప్రోత్సాహం అందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికంగా అభ్యున్నతికి ఈ పథకం ద్వారా బ్యాంకు రుణాలను అందించేందుకు చర్యలు తీసుకున్నదన్నారు. మొదటి విడత లబ్ధిదారులు విజయవంతంగా యూనిట్లను నడపగలిగితే, వారిని స్ఫూర్తిగా తీసుకుని మిగతా మహిళా సభ్యులు కూడా ఉత్సాహంగా ముందుకు వస్తారన్నారు. సమావేశంలో ఎల్‌డీఎం శ్రీనివాస రావు, డీఆర్‌డీఏ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ స్వయం సహాయక మహిళా సంఘాల నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ రంగంలో సంస్కరణలను వ్యతిరేకిద్దాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు
- విద్యుత్ అమరవీరులకు ఘన నివాళులు

నవతెలంగాణ-కందనూలు

సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో విద్యుత్ అమరవీరులు రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామిల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు మాట్లాడుతూ 2000 సంవత్సరం ఆగస్టు 28న సీపీఐ(ఎం) వామపక్షాల ఆధ్వర్యంలో ఛలో అసెంబ్లీ నిర్వహించగా హైదరాబాదు బషీర్బాగ్‌లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కాల్పులు జరిపి రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామిలను చంపిందని, 27 మంది పైన కాల్పులు జరపగా నెలల తరబడి చికిత్స పొంది నేడు జీవిస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం హైదరాబాద్ బషీర్బాగ్‌లో గుర్రాలతో తొక్కించడం, భాష్ప వాయు గోళాలు ప్రయోగించడం, రబ్బర్ బుల్లెట్లను వేయడం, అనంతరం బుల్లెట్లతో కాల్చి చంపారని విమర్శించారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, విద్యుత్తు ప్రైవేటీకరణ ఆపాలని పెద్ద ఎత్తున 100 రోజులపాటు సీపీఐ(ఎం) వామపక్ష ఆధ్వర్యంలో పోరాటం సమరశీలంగా జరిగిందని, చివరి దశలో కాంగ్రెస్ కలిసి వచ్చి బషీర్బాగ్ కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. నాటి నుండి దాదాపు 15ఏళ్ల పాటు కరెంటు చార్జీలు పెరగలేదని, విద్యుత్ ప్రవేటికరణ ఆగిందన్నారు. నేడు మళ్లీ ఎన్డీఏ ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రధానమంత్రి నాయకత్వంలో విద్యుత్తు సవరణ చట్టం-2020 తీసుకొచ్చి మొత్తం రైతులు, ప్రజలపైన విపరీతమైన భారాలు వేసేందుకు సిద్ధమైందని విమర్శించారు. రైతుల మోటార్లకు మీటర్లు బిగిస్తారని మీటర్లకు చార్జీలు నెలకు రైతులు రూ.3వేల నుండి రూ.3500 వరకు చెల్లించాల్సి వస్తుందన్నారు. నేడు గృహ వినియోగదారులు, ఫ్యాక్టరీ యజమానులు, వ్యాపారస్తులకు వాణిజ్య సంస్థలకు మూడు కేటగిరీలుగా స్లాబులు పెట్టి చార్జీలు పెట్టారన్నారు. నేడు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు తెలంగాణ ప్రభుత్వం ఇస్తుందని, ఇవేమీ లేకుండా ఒకటే స్లాబు పెట్టి పెట్టుబడుదారులకు, వాణిజ్య వ్యాపారులకు, కుటుంబ వినియోగదారులకు అందరికీ ఒకటే స్లాబ్ పెట్టి దోపిడీ చేసేందుకు ప్రైవేటు సంస్థలకు విద్యుత్తును అప్పగించేందుకు సబ్ కాంట్రాక్ట్ లైసెన్సు పద్ధతి తీసుకొచ్చి రాష్ట్ర ప్రభుత్వాలకు ఎలాంటి అధికారం లేకుండా భారాలు మోపేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైందని విమర్శించారు. నేటి వరకు విద్యుత్తు సమస్త కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి జాబితాలో ఉన్నదని దీన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను ఖాతర్ చేయకుండా ఫెడరల్ వ్యవస్థకు ముప్పు తెచ్చే విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్తు అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ ప్రవేటికరణకు వ్యతిరేకంగా విద్యుత్తు సవరణ చట్టాన్ని రద్దు చేసేంతవరకు పోరాటమే విద్యుత్ అమరవీరులకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్, జిల్లా నాయకులు మధు, లింగం, క్రాంతి, రఫీ, వెంకటస్వామి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.





కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండలం సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో విద్యుత్ అమరవీరులు రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామిల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.శివవర్మ, జిల్లా నాయకుడు ఎం.దశరథం, మండల నాయకులు ఎండీ.సలీం, జల్లాపురం సురేందర్ పాల్గొన్నారు.

ఘనంగా అనిల్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఊరుకొండ



ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని తన వంతు సహాయ సహకారాలు అందించి ఆదుకునే ఆశాజ్యోతి, జన హృదయనేత.. ప్రజా నాయకుడు జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి అందరివాడని కాంగ్రెస్ మండల యువ నాయకులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మండల పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. అదేవిధంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ కంఠం విజయుడు, యూత్ మండల ప్రెసిడెంట్ అభ్యర్థి వంగ సంతోష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రెటరీ శ్రీనివాస్ యాదవ్, మాజీ వార్డ్ నెంబర్ నరేష్ యాదవ్, కృష్ణ, బాబు, నవీన్, పండు, శ్రీకాంత్, పవన్, రాకేష్, కిట్టు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థలోని మార్పులపై ఫిజిక్స్ అరుణ్ పేపర్ ప్రెజెంటేషన్

నవతెలంగాణ-కందనూలు



తెలంగాణ విద్యా వ్యవస్థలోని మార్పులపై సలహాలు, సూచనలు స్వీకరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన సందర్భంగా తెలంగాణ లెక్చరర్స్ ఫోరం ఆధ్వర్యంలో బుధవారం పాలమూరులో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర విద్యా వ్యవస్థ సమాలోచన సదస్సులో జిల్లా కేంద్రానికి చెందిన ఫిజిక్స్ అరుణ్ పాల్గొని పేపర్ ప్రెజెంటేషన్ చేసి ఉపన్యసించారు. టీఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సందర్భంగా ఫిజిక్స్ అరుణ్ మాట్లాడుతూ 'గత రెండు దశాబ్దాలుగా వివిధ ప్రయివేటు విద్యాసంస్థల్లో హైస్కూల్ స్థాయి నుంచి డిగ్రీ స్థాయి వరకు బోధించడంతో పాటు ఐఐటీ, నీట్, టెట్, టీటీసీ, పాలిటెక్నిక్, ఎంసెట్ ప్రవేశపరీక్షలకు శిక్షణ ఇచ్చిన వ్యక్తిగా విద్యారంగంతో ఉన్న అనుబంధంతో కొన్ని సూచనలు చేస్తున్నానని, హైస్కూల్, ఇంటర్ స్థాయిలో సిలబస్, పర్యావరణ విద్య, ఆటలు, ప్రాక్టికల్స్ వంటి వాటిపై వివరించారు.కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సెల్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, తెలంగాణ లెక్చరర్స్ ఫోరం కన్వీనర్ డాక్టర్ కత్తి వెంకటస్వామి, రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణయ్య, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి, ప్రొఫెసర్ జానయ్య, సదానందం, నిరంజన్, రమేష్ గౌడ్, మోహన్ రెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

కేజీబీవీ ఎస్ఓ పనితీరుపై విచారణ జరపాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు

నవతెలంగాణ-కందనూలు



వట్టెం కేజీబీవీ ఎస్ఓ పనితీరుపై ఏసీబీ విచారణ జరపాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. వట్టెం కేజీబీవీలో పని చేస్తున్న డే వాచ్మెన్, ఇద్దరూ వంట సహాయకులను అక్రమంగా పనిలో నుంచి ఎస్ఓ తొలగించడం అన్యాయమని, వీరిని వెంటనే విధులలోకి తీసుకొని, ఎస్ఓ పనితీరుపై ఏసీబీ విచారణ జరపాలని బాధితులతో కలిసి బుధవారం కలెక్టర్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వట్టెం కేజీబీవీ ఎస్ఓ చేస్తున్న అవినీతి, అక్రమాలు ఈ వర్కర్లకు తెలియజేయడంతో వీరి నుండి ఎప్పటికైనా నాకు ఇబ్బందని భావించి గత ఆరు నెలల క్రితం తోటి వర్కర్లను ప్రేరేపించి ఈ ముగ్గురి వర్కర్లను వేరే పనిమీద పంపించి పప్పులో యాసిడ్ పోయించి ఈ పని అంతా డే వాచ్ మెన్ శాంత, వంట సహాయకులు జ్యోతి, లక్ష్మీలు చేశారని తోటి వర్కర్లతో ప్రాపగండ చేయించి ఈ ముగ్గురి వర్కర్లను పనిలో నుండి తొలగించారు. ఈ పని తాము చేయలేదని ఎస్ఓ కాళ్ళ మీద పడిన కనికరించకుండా అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి వీరిని పనిలో నుండి తొలగించింది. ఇది కుట్రపూరితంగా చేసిన చర్య అన్నారు. జరిగిన సంఘటనపై ఉన్నతాధికారులను ఆశ్రయించగా దీని మీద డీఈవో ఎంక్వయిరీ ఆఫీసర్‌ను వేయించి, ఎంక్వైరీ చేయించడం కూడా జరిగింది. కానీ డీఈఓ ఇప్పటికీ విచారణ చేసిన రిపోర్టులను బయట పెట్టడం లేదు. ఈ సంఘటనలో డీఈవో, ఎస్ఓ కుమ్మక్కై వీరిని గత ఆరు నెలల నుంచి ఎస్ఓ దగ్గరికి వెళ్తే డీఓ దగ్గరకు వెళ్ళమని చెప్పడం, డీఈవో దగ్గరకు వెళ్తే ఎస్ఓను కలవమని చెప్పడం ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ కాలయా పన చేస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని వెంటనే స్పందించి ఈ ముగ్గురిపై చేసిన విచారణ రిపోర్టును బహిరంగ పరచాలన్నారు. ఎస్ఓ పనితీరుపై ఏసీబీ సమగ్ర విచారణ జరపాలని సమగ్ర విచారణ జరిపి, గత కొన్ని సంవత్సరాలుగా కేజీబీవీలో పనిచేస్తూ జీవిస్తున్న వీరికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే భవిష్యత్తులో న్యాయం జరిగేంత వరకు ఆందోళనలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వర్ధం పర్వతాలు, జిల్లా నాయకులు రాజ్ కుమార్, సుమలత, వెంకటయ్య బాధితులు జ్యోతి, శాంత, లక్ష్మీలు తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ కానీ, రేషన్ కార్డు లేని రైతులు కుటుంబ నిర్ధారణ చేసుకోవాలి

- మండల వ్యవసాయ అధికారి శోభారాణి

నవతెలంగాణ-వెల్దండ



గతంలో ఆయా బ్యాంకులలో పంట రుణాలు తీసుకొని ప్రభుత్వం అందించిన రుణమాఫీలో అర్హత సాధించని రైతులు వ్యవసాయ క్లస్టర్లలోని రైతు వేదికలలో వ్యవసాయ అధికారుల వద్ద కుటుంబ నిర్ధారణ చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి శోభారాణి సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రుణమాఫీ కోసం కుటుంబ నిర్ధారణ చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఆయా గ్రామాల అడాప్టెడ్ బ్యాంకులలో పంట రుణాలు తీసుకొని రేషన్ కార్డు లేకుండా రుణమాఫీ కానీ రైతులు కుటుంబ నిర్ధారణ కోసం కుటుంబ సభ్యుల పట్టాదారు పాసుపుస్తకం, క్రాప్‌లోన్ అకౌంట్ సంబంధిత పత్రాలు, కుటుంబ సభ్యులందరి ఆధార్ కార్డులతో కుటుంబ నిర్ధారణ చేసుకోవాలన్నారు.

ఐకేపీ వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

- ఐకేపీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజకుమార్
- కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని కలెక్టరేట్ ముందు ధర్నా

నవతెలంగాణ-కందనూలు



ఐకేపీ వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గురించి, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ఐకేపీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజకుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఐకేపీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐకేపీ వీఓఏలక ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఐకేపీ వీఓఏ ఉద్యోగులను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి రూ.26వేలు కనీస వేతనం ఇస్తామని చెప్పారన్నారు. వాటిని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నామన్నారు. అదేవిధంగా రూ.10లక్షల సాధారణ భీమా ఆరోగ్య బీమా కల్పించి ఐడెంటి కార్డులు ప్రభుత్వం నుంచి ఇవ్వాలని కోరారు. గ్రామ సంఘం నుండి 3000 ఇప్పించాలని జీవో నెంబర్ 58ని రద్దు చేయాలన్నారు. అట్లాగే గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా వీఓఏలకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అట్లాగే వీఓఏలకు సీసీలుగా ప్రమోషన్లు కల్పించాలని, రాజకీయ వేధింపులు ఆపాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విభేలు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కోశాధికారి సుమలత, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు పర్వతాలు, ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు సుమతి, దేవయ్య, మల్లేష్, రామస్వామి, జంగయ్య, వెంకటస్వామి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసింది తోడేలు అంటున్న అధికారులు

- దాడి చేసింది చిరుతపులి అంటున్న రైతులు
- సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిర్ధారిస్తాం
- ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కురుమంతి

నవతెలంగాణ-ఊరుకొండ



ఊరుకొండ మండల పరిధిలోని బొమ్మరాశిపల్లి గ్రామంలో శనివారం నుండి నేటి వరకు అడవి జంతువులు అర్ధరాత్రి మూగజీవాలపై దాడి చేసి చంపేస్తున్నాయి. దాడి చేసిన అడవి జంతువులను మంగళవారం అర్ధరాత్రి మేము చూసాం, అవి చిరుతపులులని బాధిత రైతులు, ప్రత్యక్షంగా చూసిన పరిసర వ్యవసాయ పొలాల రైతులు చెబుతున్నారు. బుధవారం సంఘటన స్థలానికి చేరుకున్న డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కురుమంతి అడవి జంతువు పాదాల గుర్తులను ఆధారంగా చేసుకొని అవి చిరుతపు కాదు బంగారు తోడేళ్ళు అని అనుమాన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం రాత్రి జీనిగా పర్వతాలు వ్యవసాయ పొలంలో షెడ్డులో కట్టేసిన మేకను కిరాతకంగా దాడి చేస్తుంటే బాధిత రైతులు సంఘటన స్థలం చేరుకొని రెండు చిరుత పులులను భయపెట్టామని, వాటిలో ఒకటి చెట్టు ఎక్కిందని.. మరొకటి చెట్టు కింద ఉందని రైతులు పేర్కొంటున్నారు. ఫారెస్ట్ అధికారులు మాత్రం అడవి జంతువుల పాదాల ముద్రలను చూసి అవి చిరుత పులులు కాదని.. చిరుతపులు అయితే మనుషులపై దాడి చేసేవని వివరించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కురుమంతి మాట్లాడుతూ ఉన్నతాధికారులకు, ఫారెస్ట్ రిస్క్ టీంకు సమాచారం ఇచ్చాం త్వరలోనే అడవి జంతువులు దాడి చేసిన ఆయా ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. సీసీ కెమెరాలు ఆధారంగా అడవి జంతువును పక్కాగా గుర్తించవచ్చని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు విషయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు భద్రం చేయడంలో గ్రామ రైతులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎఫ్‌బీఓ వెంకటరమణ, ఫారెస్ట్ వాచర్ చంద్రుడు, బాధిత రైతులు జీనుగ మల్లయ్య, పర్వతాలు, పోలేపల్లి శ్రీనివాస్ గౌడ్, బొమ్మసాని మల్లయ్య, మధు, బొమ్మసాని ఆంజనేయులు, శేఖర్ గౌడ్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

వైద్యుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-నారాయణపేట

నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగాఉన్న స్పెషలిస్ట్ వైద్యుల పోస్టులకు అర్హులైన వారి నుండి దరఖాస్తులు తీసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రామ్ కిషన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆధ్వర్యంలో డాక్టర్ల నియామకాలు జరుగుతాయని, సెప్టెంబర్ 2న ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు అప్పక్‌పల్లి దగ్గర ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఇంటర్వ్యూకు హాజరు కావాలని తెలిపారు. కాంటాక్ట్ ప్రాతిపదికన వివిధ స్పెషలిస్టులకు గౌరవ వేతనం ఉంటుందని తెలిపారు. ప్రొఫెసర్లు 9, అసోసియేట్ ప్రొఫెసర్లు 17, అసిస్టెంట్ ప్రొఫెసర్లు 16, సీనియర్ రెసిడెంట్లు 20 పోస్టులకు దరఖాస్తు లావనిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులు చేసుకునే అభ్యర్థులు ఎండి, ఎమ్మెస్, పీజీ, డిగ్రీలలో సాధించిన మార్కులు పరిగణలోనికి తీసుకుంటామని, ఆర్‌ఓఆర్‌ను అనుసరిస్తామని ప్రిన్సిపాల్ రామ్ కిషన్ తెలిపారు. దరఖాస్తుదారులు 45ఏళ్ల లోపు ఉండాలని, స్థానికేతర అభ్యర్థుల కంటే స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు సూచించారు. నోటిఫికేషన్ కొరకై www.gmenanarayanpet.org, https://narayanpet.telangana.gov.in సంప్రదించాలని తెలిపారు. దరఖాస్తుతో పాటు ఒరిజినల్ అకాడమిక్ సర్టిఫికెట్లు పాస్పోర్ట్ సైజు ఫోటో రెండు సెట్లు అకాడమీ సర్టిఫికెట్ల జిరాక్స్ ఫోటో కాపీలతో సెప్టెంబర్ 2న గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఛాంబర్‌లో జరిగే ఇంటర్వ్యూ కు హాజరుకావాలని తెలిపారు.

ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలు చేసి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

- తపస్ జిల్లా సమన్వయకర్త నర్సింగప్ప



నవతెలంగాణ-ఊట్కూర్

ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలుచేసి ఉపాధ్యాయులను న్యాయం చేయాలని తపస్ జిల్లా సమన్వయ సమన్వయకర్త నర్సింగప్ప ప్రధాన కార్యదర్శి కృష్ణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని సమస్తాపూర్, కొల్లూరు, ఎడవెల్లి, చిన్న పొర్ల, పెద్ద పొర్ల, మల్లేపల్లి, తిప్రస్ పల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో తపస్ సభ్యత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించి ఉపాధ్యాయులతో కలిసి వారు మాట్లాడుతూ నాణ్యమైన బోధన ద్వారా ప్రభుత్వ బడుల పటిష్టతకు ఉపాధ్యాయులు చేయూత ఇస్తున్నారన్నారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్‌కు ఎన్నో ఏళ్లుగా అనేక చిక్కులతో ఉన్నప్పుడు అప్పటి ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ద్వారా పరిష్కారం కోసం తపస్ చేసిన కృషి ఫలితంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి తగు ఆదేశాలు జారీ చేసింది. కానీ అప్పటి ప్రభుత్వం తగిన చొరవ తీసుకోనందున ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలుకు నోచుకోలేదని వాపోయారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం తగు చొరవ తీసుకొని అమలు చేసి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు. నూతన పీఆర్సీ ఇవ్వాలని, జీఓ 317 బాధితుల సమస్య త్వరగా పరిష్కరించాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా మీడియా ఇంచార్జీ కిరణ్, మండల సహకార్యదర్శి గోపాల్, మండల నాయకులు రమేష్, కృష్ణ, వెంకటయ్య, కల్పన, కళ్యాణి, అంబికా, లక్ష్మీ రాజశ్రీ, సుజిత కుమారి, నర్సమ్మ, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ క్రీడ దినోత్సవ శుభాకాంక్షలు

నవతెలంగాణ-నారాయణపేట

నారాయణపేట స్థానిక వ్యాయామ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు, యువకులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, పుర ప్రముఖులు, మహిళలకు జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు. నేడు స్థానిక మినీ స్టేడియంలో ఉదయం 6:30గంటలకు క్రీడా దినోత్సవ ర్యాలీ ఉంటుందని ఈ క్రీడా దినోత్సవ ర్యాలీని జయప్రదం చేయగలరని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ఎస్.వెంకటేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ర్యాలీకి అందరిని పేరుపేరునా ఆహ్వానిస్తున్నామని తెలిపారు.

అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ 2వ సెమిస్టర్ షెడ్యూల్

నవతెలంగాణ-నారాయణపేట

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు 2వ సెమిస్టర్ పరీక్ష ఫీ చెల్లించుటకు చివరి తేదీ 20 సెప్టెంబర్ 2024 వరకు చెల్లించగలరని స్టడీ సెంటర్ సమన్వయకర్త భాస్కర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2వ సెమిస్టర్ అక్టోబర్ 28 నుంచి నవంబర్ 4 వరకు పరీక్షలు నిర్వహించబడునని తెలిపారు. మిగతా వివరాల కొరకు స్టడీ సెంటర్ నారాయణపేట నందు సంప్రదించగలరని కోరారు.

లక్ష్యంతో కష్టపడి చదవాలి : ఎంఏ.రషీద్



నవతెలంగాణ-నారాయణపేట

విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష్య సాధనకు కష్టపడి చదవాలని నారాయణపేట జిల్లా మైనారిటీ అధికారి ఎంఏ.రషీద్ అన్నారు. బుధవారం తెలంగాణ మైనారిటీ స్కూల్లో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ విద్యార్థుల కోసం విరివిగా మైనారిటీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఖాజా మెహబూబ్ ఖాన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ బహుకరణ



నవతెలంగాణ-కోస్గి

తాము చదువుకున్న పాఠశాలలో మరెందరో విద్యార్థుల చదువుకు ఉపయోగపడే కంప్యూటర్ను 98 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం మల్లికార్జున్‌కు అందజేశారు. బుధవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులను ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. చారిటీ ద్వారా మరింత సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఇందులో పాలెం ప్రశాంత్, నవీన్, సంతోష్ కుమార్, శంకర్, సిఆర్పి బాలరాజులు, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

నూతన భవనం డిస్ట్రిక్ స్టోర్ మంజూరు చేయాలి

- విద్యుత్ కాంట్రాక్టర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పోలేమోని క్రిష్ణ

నవతెలంగాణ-నారాయణపేట

జిల్లా కేంద్రంలోని విద్యుత్ ఎస్ఈ కార్యాలయ పర్యటనకు వచ్చిన విద్యుత్ శాఖ సియమ్డి ముషారఫ్ అలీకి జిల్లా కేంద్రంలో ఎస్ఈ కార్యాలయ నూతన భవనం, డిస్ట్రిక్ స్టోర్ ఏర్పాటు చేయాలని జిల్లా విద్యుత్ కాంట్రాక్టర్ల సంఘ అధ్యక్షుడు పోలేమోని కృష్ణ బుధవారం వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా ఏర్పడి ఏడేళ్లు గడుస్తున్నా సొంత భవనం లేదన్నారు. అదే ప్రాంగణంలో ఇతర భవనాన్ని వాడుకుంటు న్నారన్నారు. అదేవిధంగా డిస్ట్రిక్ స్టోర్ లేనందువల్ల మెటీరియల్స్ కొరకు మహబూబ్‌నగర్ కు వెళ్లాల్సివస్తుందని వెంటనే ఎస్ఈ కార్యాలయ నూతన భవనం, డిస్ట్రిక్ స్టోర్ ఏర్పా టు చేయాలని కోరారు. కార్యక్రమం లో కాంట్రాక్టర్లు కతాల్, శ్రీకాంత్, మోదీన్, అశోక్ గౌడ్, పాషా, సూరి తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి ఉండాలి : కలెక్టర్

నవతెలంగాణ-నారాయణపేట



జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి హెడ్మాస్టర్లు కృషి చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారి, ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీఎం శ్రీతో అన్ని రకాల అభివృద్ధి చేయడానికి జిల్లాలో మొదటి విడత 12 పాఠశాలలు, రెండవ విడత ఏడు పాఠశాలలు ఈ పథకం కింద ఎంపిక కాబడ్డాయని తెలిపారు. ఈ పాఠశాలలను ఆరు సంవత్సరాలలో విడతలవారీగా అన్ని విధాల అభివృద్ధి పనులు చేస్తారని తెలిపారు. పాఠశాల అభివృద్ధి కొరకు ప్రధానోపాధ్యాయులు వార్షిక ప్రణాళిక తయారు చేసుకుని అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఈఓ ఎండీ.ఘనీ, ఎస్ఓలు శ్రీనివాస్, విద్యాసాగర్, రాజేందర్, పద్మనాళిని, నాగార్జున రెడ్డి, పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో మందుల కొరత లేకుండా చూడాలి

- కలెక్టర్ సిక్త పట్నాయక్
- కాన్పుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలి
- మహిళా శక్తి క్యాంటీన్లను చేపట్టాలి

నవతెలంగాణ-కోస్గి

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మందుల కొరత లేకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టి, కాన్పుల సంఖ్య పెంచేందుకు చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రికి సరిపడా వైద్య సిబ్బంది ఉన్నారా.. అవసరమైతే తనకు తెలియజేయాలన్నారు. ఆస్పత్రికి రోజు ఎంతమంది అవుట్ పేషంట్, ఇన్ పేషెంట్లు వస్తుంటారని డాక్టర్‌ను ప్రశ్నించగా వైద్య సేవలపరంగా బాగానే ఉన్నా మందుల కొరత సమస్యగా మారిందని మెడికల్ ఆఫీసర్ కలెక్టర్‌కు తెలపగా, స్పందించిన ఆమె ఆస్పత్రికి ఏమేమి మందులు కావాలో ఇండెంట్ తయారు చేసి తనకు పంపించాలని ఆదేశించారు. ఆస్పత్రిలోని ప్రసవాల వార్డు, సర్జికల్ గది, జనరల్ వార్డు, రికవరీ గది, మందుల పంపిణీ గదిని పరిశీలించారు. మున్సిపాలిటీ కేంద్రంలో తప్పనిసరిగా రెండు మహిళా శక్తి క్యాంటీన్లను వీలైనంత తొందరలో ప్రారంభించాలని, ఇప్పటి దాకా కోస్గిలో మహిళా శక్తి కాంటీన్ను ఎందుకు ఏర్పాటు చేయలేదని మున్సిపల్ కమిషనర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదిక చర్యలు చేపట్టాలన్నారు. పట్టణంలో పారిశుద్ధ్య సేవలను మెరుగు పరచాలని, ఆస్పత్రి ఆవరణలోనూ పారిశుద్ధ సేవలను మెరుగు పరిచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



చిన్నపిల్లల ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-నారాయణపేట

జిల్లా కేంద్రంలోని చిన్నపిల్లల ఆసుపత్రిని బుధవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని చిన్న పిల్లల వార్డు, తల్లుల గది, మందుల నిల్వ గది, ఆలన, ఆదరణ, సేవా గదిని కలెక్టర్ పరిశీలించారు. చిన్న పిల్లల వార్డులో ఒకే మంచంపై ఇద్దరు, ముగ్గురు చిన్నారులు చికిత్సలు పొందుతుండటం చూసి ఎందుకు ఈ పరిస్థితి ఉందని ఇంచార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ మల్లికార్జున్ ను ప్రశ్నించారు. ఆస్పత్రిలోని ఓ వార్డును జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు క్యాంటీన్ కోసం తీసుకోవడంతో గది, మంచాల కొరత ఏర్పడిందని మల్లికార్జున్ కలెక్టర్ కు తెలిపారు. స్పందించిన కలెక్టర్ వెంటనే ఆ గదిని తిరిగి తీసుకుని అవసరమైన మంచాలను ఏర్పాటుచేసి చిన్నపిల్లలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారుల బంధువులు ఆస్పత్రిలో మందులు ఇవ్వడం లేదని, తాము డబ్బులు పెట్టి బయట కొనుగోలు చేస్తున్నామని కలెక్టర్‌కు తెలపగా, స్పందించిన కలెక్టర్ వెంటనే ఏ ఏ మందులు అవసరమో తనకు నివేదిక పంపించాలని తాను మందులను వీలైనంత తొందరగా తెప్పిస్తానని మల్లికార్జున్ తో చెప్పారు. కాగా మరికొందరు తల్లిదండ్రులు చిన్న పిల్లల వార్డులో ఏసీలు, ఫ్యాన్లు పనిచేయడం లేదని, తమ పిల్లలు ఉక్కపోత తో సతమతమవుతున్నారని సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే పిల్లలకు అవసరమైన చోట ఐదు ఫ్యాన్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆస్పత్రిలో తాగు నీటి కొరత, మరుగుదొడ్ల సౌకర్యం సరిగ్గా లేవని రోగుల బంధువులంతా కలెక్టర్ తో మొర పెట్టుకోగా, స్పందించిన కలెక్టర్ ఆస్పత్రిలోని అసౌకర్యంగా ఉన్న మరుగుదొడ్లను పరిశీలించారు. మున్సిపల్ ఇంజనీర్ మహేష్ ను పిలిపించి మరుగుదొడ్ల కు సంబంధించిన సెప్టిక్ ట్యాంక్ మరమ్మతు పనులు వెంటనే చేయించాలని, అలాగే ఆస్పత్రికి మిషన్ భగీరథ పైప్‌లైన్ కనెక్షన్‌ను ఇవ్వాలని ఆదేశించారు. పట్టణంలోని అన్ని వార్డులతోపాటు చిన్నపిల్లల ఆసుపత్రిలోనూ కొందరు పారిశుద్ధ్య సిబ్బందిని పురమాయించి ఆస్పత్రి ఆవరణ అంతా పరిశుభ్రంగా ఉంచేటట్లు మెరుగైన పారిశుద్ధ చర్యలు చేపట్టాలని సూచించారు. ఓ డయాలసిస్ పేషంట్ వచ్చి తమకు పింఛను రావడం లేదని కలెక్టర్ కు తెలపగా వెంటనే డయాలసిస్ పేషంట్ల వివరాలు తీసుకొని అందరికీ పింఛన్లు వచ్చేటట్లు చూడాలని కలెక్టర్ అడిషనల్ డిఆర్డిఓ అంజయ్యకు సూచించారు. అనంతరం ఆస్పత్రి బయట మున్సిపల్ మార్కెట్ యార్డ్‌కు సంబంధించి ఖాళీగా ఉన్న స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆ స్థలంలో మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు విషయమై కలెక్టర్ అడిషనల్ డీఆర్‌డీఓకు తగిన సలహాలు సూచనలు ఇచ్చారు.



వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు పాటించాలి : కలెక్టర్

నారాయణపేట : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రైవేటు ఆస్పత్రులు మెడికల్ డైరెక్టర్స్ డాక్టర్లకు సీజనల్ వ్యాధులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో ముఖ్యంగా దోమకాటు జంతువుల మార్పు వల్ల వచ్చే మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, ఫ్లూ జ్వరం హెపటైటిస్ వంటి వ్యాధులు గూర్చి అవగాహన కల్పించాలన్నారు. జ్వర పీడితులు ఆస్పత్రికి వచ్చినప్పుడు ఆ వ్యక్తికి సంబంధించిన రక్త నమూనాలు పూర్తి సమాచారాన్ని జిల్లా వైద్యశాఖ అధికా రులకు లేదా ప్రోగ్రాం అధికారికి అందించాలని ఆదేశించారు. రాఘవేంద్ర ఆస్పత్రిలో డెంగీ కేసులు ఎన్ని వచ్చాయని అడిగారు. డీఎంహెచ్ఓ ప్రతి ప్రైవేట్ ఆస్పత్రిని తనిఖీ చేసి వివరాలు పంపాలన్నారు. గీత ప్రైవేట్ ఆస్పత్రిలో ఫీవర్ సంబంధించిన 16 కేసులు నమోదయ్యాయని తెలిపారు. అన్ని ఫీవర్ కేసులు నోటిఫైడ్ చేయాలన్నారు. బాలాజీ హాస్పిటల్ కోస్గిలో ఎన్ని బెడ్స్ ఉన్నాయని కలెక్టర్ అడిగారు. ఈ సమావేశంలో డిఎం హెచ్ ఓ డాక్టర్ కే. సౌభాగ్య లక్ష్మి, డాక్టర్ రాఘవేందర్ రెడ్డి డాక్టర్ శైలజ డాక్టర్ సాయిరాం పాల్గొన్నారు.

మారండి.. మంచిగా బతకండి : ఎస్పీ

నవతెలంగాణ-ఊట్కూర్

మారండి.. మంచిగా బతకండని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. బుధవారం మధ్యాహ్నం ఉట్కూరు మండలంలోని కమ్యూనలి సస్పెక్ట్ రౌడీ షీటర్స్‌తో ఎస్పీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరూ ప్రస్తుతం ఏం పని చేస్తున్నారు. ఎలా జీవిస్తున్నారు. వారి నేర చరిత్ర, ప్రస్తుత జీవన విధానం, స్థితిగతులను, నేర ప్రవృత్తి వైపు తిప్పడానికి ప్రేరేపించిన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. సత్ప్రవర్తనతో మెలిగే వారికి పోలీస్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వారికి సూచించారు. జిల్లా పరిధిలో రౌడీషీటర్స్, కమ్యూనలి సస్పెక్ట్ షీటర్ల కార్యకలాపాలు పోలీసుల నిఘాలో ఉన్నాయని, చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరన్నారు. ఉట్కూర్ మండల పరిధిలో గల కొంతమంది కమ్యూనలి సస్పెక్ట్ రౌడీ షీటర్లకు ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో కౌన్సెలింగ్ నిర్వహించారు. నేరస్థులు చట్టం నుండి తప్పించుకోవడం అసాధ్యమని నేరస్థులు తమ అకృత్యాలు పునరావృతం కాకుండా సరైన మార్గదర్శకత్వంతో వారి ఆలోచనా విధానంలో మార్పు తీసుకురావడానికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని, మొండిగా ఉండి, తమ పాత పద్ధతులను వదులుకోని వారి మీద అదేవిధంగా మళ్ళీ నేరాలు చేసే వారిపై ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్(పీడీ యాక్ట్) నమోదు చేయడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. నేరం చేసే ముందు, మీరు మీ కుటుంబాలు, పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాలన్నారు. షీటర్లు మంచిగా మారి ఎలాంటి నేరాలు చేయకుండా సమాజాభివృద్ధికి దోహదా పడినట్లయితే, వారి సీట్లు తొలగించడానికి తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు. అదేవిధంగా రానున్న పండుగల సందర్భంగా మండల పరిధిలో ఎలాంటి మతపరమైన గొడవలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండాలని కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ ఎన్.లింగయ్య, ఎస్‌బీ సీఐ రామ్‌లాల్, ఉట్కూర్ ఎస్సై కృష్ణంరాజు, కమ్యూనలి సస్పెక్ట్, రౌడీషీటర్స్, తదితరులు పాల్గొన్నారు.



విద్యా సామర్థ్యాలు పెంచేలా కృషి చేద్దాం

- ట్రైనీ కలెక్టర్ గరిమ నరుల

నవతెలంగాణ-ఊట్కూర్

విద్య సమస్యలు పెంచేలా కృషి చేద్దామని ట్రైని కలెక్టర్ గరిమ నరుల అన్నారు. మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మండల పరిషత్ ప్రాథమిక ఉర్దూ మీడియం పాఠశాలలను బుధవారం ట్రైని కలెక్టర్ గరిమ నరుల ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆంగ్లం పాఠ్యపుస్తకాలలోని ప్రశ్నలు అడిగి జవాబు తెలుసుకున్నారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో విద్య సామర్థ్యాలను పరీక్షించారు. సర్కారు పాఠశాలల్లో చదివే పిల్లల్లో విద్యా సామర్థ్యాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఇందుకోసం ప్రాథమిక స్థాయిలో (ఎఫ్ఎల్ఎన్) ఫౌండేషన్ లెర్నింగ్ న్యూమరసీ, ఉన్నత విద్యార్థుల ప్రగతి కోసం లిప్ (లెర్నింగ్ ఇంప్రూవ్ మెంట్ ప్రోగ్రాం) కార్యక్రమాలను పునరుద్ధరించారన్నారు. ఎఫ్ఎల్ఎన్ లిప్ అమలుపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈనెల విద్యార్థులకు తుది పరీక్షలు (బేస్ లైన్ టెస్ట్)అన్ని పాఠశాలల్లో నిర్వహిస్తున్నారు. ప్రాథమిక విద్యార్థుల్లో కనీస అభ్యాసన సామర్థ్యాలు పెంచేందుకు ఫౌండేషనల్ లెర్నింగ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమానికి కేంద్రం శ్రీకారం చుట్టింది. తుది విడత పరీక్షలు నిర్వహించి అభ్యాసన సామర్థ్యాలు తగు చర్యలు పెంపొందించనున్నారు. వర్కిట్స్, సిలబస్ మాడ్యుల్, పాఠ్యపుస్తకాల ఆధారంగా బోధన చేయాలని విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి శ్రీనివాస్, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.



ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పొద్దు

నవతెలంగాణ-నారాయణపేట

తెలంగాణ భవన నిర్మాణం సంక్షేమ బోర్డు ద్వారా అందించే సంక్షేమ పథకాలను ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పొద్దని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని మున్సిపాల్ పార్క్ ముందర ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం భవన నిర్మాణ సంక్షేమ బోర్డును ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పథకాలను టెండర్ ద్వారా ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పడం ద్వారా కార్మికుల నుండి వచ్చే దరఖాస్తులను చిన్న చిన్న కారణాల చేత తిరస్కరించి బోర్డులో జమ అయినా డబ్బులు ఖాజేసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి ప్రభుత్వం కార్మికులకు నష్టం కలిగించే విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న డెత్ క్లెయిమ్లలకు బడ్జెట్ కేటాయించాలని కోరారు. తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు గుండ్లగుంట లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో వేల కోట్ల రూపాయలు ఉన్నందున ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల యొక్క కన్ను పడ్డదని అందువల్లనే ప్రభుత్వాల చేత టెండర్ ద్వారా సంక్షేమ పథకాలను పొందాలని చూస్తున్నారని విమర్శించారు. కార్మికులకు ఇచ్చే బెనిఫిట్స్ ప్రభుత్వం ఇచ్చే పథకాల బెన్‌ఫిట్ను పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు జోషి మాట్లాడుతూ కార్మికులకు నష్టం కల్గించే విధానాల నుండి వెనుకకు వెళ్లాలంటే భవన నిర్మాణ కార్మికుల ఉద్యమము ను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం వివిధ డిమాండ్లతో వినతిపత్రం ధర్నా శిబిరానికి వచ్చిన మండల తహసిల్దార్ అమరేందర్ కృష్ణకు అందజేశారు. ఈ ధర్నాలో కార్మిక సంఘం సీనియర్ నాయకులు డి.వెంకట్రాములు, బాలయ్య, ధన్వాడ మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

కాట్రపల్లి రోడ్డును బాగుచేయాలి

- రైతుల పట్ల ఇటుకబట్టి యజమానులు బెదిరింపు ధోరణి మానుకోవాలి

నవతెలంగాణ-మక్తల్

మక్తల్ పట్టణం నుండి కాట్రేవుపల్లి గ్రామానికి వెళ్లవలసిన రహదారికి ఇరువైపుల విచ్చలవిడిగా అనుమతులు లేకుండా ఇటుక బట్టీలు నడుస్తున్నాయి. అలాగే ఒండ్రు మట్టి తరలింపు, అధిక లోడు గల ఇటుకలను తరలిస్తున్న కారణంగా కట్రేవుపల్లికి వెళ్లవలసిన రహదారి అత్యంత దారుణంగా గుంతల మయంగా మారిపోయింది. అనేక సందర్భాలలో రైతులు తమ పొలాలకు వెళుతుంటే కిందపడి గాయాల పాలైన వాళ్ళు చాలామంది ఉన్నారు. ఇటుక బట్టిలకు కనీసం పొలిషన్ బోర్డ్ అనుమతులు కూడ లేవు. విచ్చలవిడిగా అడ్డు అదుపులేకుండ వెలుస్తున్న ఇటుక బట్టీలను అడిగేనాదుడే లేడు.ఇటుక బట్టిలనుండి వెదజల్లుతున్న పొగ, బూడిద, వేడికాలుష్యం కారణంగా ఆరుగాలం కష్టపడి పండించిన పంటపొలాలు చేతికి రావడంలేదు. చిన్న పాటి వర్షం వచ్చిన కూడ ఆ రోడ్డుపై మా పొలాలకు వెళ్లలేని పరిస్థితి ఉన్నది. ఇదేమిటి అని ఇటుక బట్టి యజమానులను రైతులుగా మేము అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నారు. లిమా రైతుల జీవితాలతో ఆడుకుంటు రోడ్డును గుంతల మయంగ మార్చిన ఇటుక బట్టి యజమానులపై అక్రమంగా వేసిన బట్టీలపై విచారణ చేపట్టి, నాల అనుమతి లేకుండా బట్టిలను ఏర్పాటు చేసిన భూములకు రైతు బంధు నిపివేసి, గత 5 సంవత్సరాలుగా అక్రమంగా పొందిన రైతు బందును రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మక్తల్ తహసీల్దార్‌కి కట్రేవుపల్లి, యార్నగస్ పల్లి, రుద్రసముద్రం, మక్తల్, గొల్లపల్లి శివారు రైతులుగా వినతి పత్రం ఇచ్చారు. పై సమస్యలు పరిష్కరించిన యడల సెప్టెంబర్ 4 నుండి తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో తిరుపతి చిన్న నర్సింహులు, యం.నర్సింహులు, రాములు, మద్దిలేటి, రామ్ మాధవ్, చంద్రశేఖర్, తిరుపతి, వెంకటేష్, కథలప్ప, రాజు, తిరుపతి వెంకటప్ప, అంజప్ప, బండారి శివరాజ్, చిన్న నర్సింహులు, గోపాల్ గౌడ్, తెలుగు రాయప్ప, రసూల్,నారాయణ, తిరుపతి చిన్న లింగప్ప, మహదేవ్, గోపి, చెన్నప్ప, నక్క కిష్టప్ప, స్వామి, వెంకటప్ప, అరుణ్ కుమార్, తిరుపతి రమేష్, తిరుపతి కిష్టప్ప, గోపన్న, కట్రేవుపల్లీ, యార్దగాన్ పల్లి గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.





సమస్యలు పరిష్కరించాలని సంతకాల సేకరణ

నవతెలంగాణ-నారాయణపేట

ఆర్టీసీ బస్ సర్వీస్‌లను పెంచాలని, బస్ డిపోలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, ఆర్టీసీలో ఖాళీగా ఉన్న సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయలక్ష్మి అన్నారు. పీఓడబ్ల్యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ ఆవరణలో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఆర్టీసీ సంస్థ వారు వివిధ డిపోల పరిధిలో ప్రజలకు తగినన్ని బస్ సర్వీసులు కేటాయింపులు చేపట్టకపోవడంతో కొన్నిచోట్లకు నడుపుతున్న సర్వీస్‌లను కూడా తగ్గించారు. అంతేకాకుండా ఇతర ప్రాంతాలకు జిల్లాలకు నడిపే ఎక్స్ ప్రెస్‌లను రద్దు చేశారు. కొన్ని డిపోల పరిధిలోని గ్రామాలకు పల్లె వెలుగులు కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. మరికొన్ని చోట్లకు సర్వీస్ ట్రిప్పులను తగ్గించారు. ఓల్డ్ బస్సులను, కాలం చెల్లిన బస్సులను నడపడం వలన అటు డ్రైవర్లు, కండక్టర్లు ఇటు ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారన్నారు. మరి కొన్ని డిపోల్లో బస్సులకు ఇంధనం పోసుకునే వెసులుబాటు, మెకానిక్ లేని దుస్థితి ఉన్నది. తగినంత సిబ్బంది పారిశుధ్యం వంటి తదితర సమస్యలున్నాయి. ఫలితంగా ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. కావున అవసరమైన సర్వీసుల పెంచి డిపో పరిధిలోని సమస్యలు పరిష్కరించి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యం కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రగశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో (పీఓడబ్ల్యూ) జిల్లా నాయకులు సునీత, సత్తెమ్మ, మంజుల, సీపీఐ(ఎంఎల్) డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, టౌన్ కార్యదర్శి కెంచె నారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ప్రశాంత్, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి నరసింహ, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాయి కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, నాయకులు సురేష్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-మక్తల్

మక్తల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ద్రోణాచార్య స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమి మక్తల్ వారు క్రీడ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో రాణించి, తల్లిదండ్రులకు, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అదేవిధంగా ఆర్థిక పరిస్థితి బాగోలేని వారికి క్రీడల్లో రాణించేందుకు ఆర్థికసాయం అందించి, ప్రోత్సహించడానికి మేమెప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు. కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలిపారు

యజ్ఞ యాగాలతోనే ముక్తికి మార్గం

నవతెలంగాణ-నారాయణపేట



యజ్ఞం యాగాలు చేయడం వలన సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పుష్కలంగ పండి దేశం సుభిక్షంగా ఉంటుందని, ముఖ్యంగా వాయు, జల కాలుష్య నివారణకు దోహద పడుతుందని, యజ్ఞం చేయడం వలన అన్ని విధాల దేశం సుభిక్షంగా ఉంటుందని ఆర్యా సమాజ్ ప్రతినిధి సభ ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులు విఠల్ రావ్ ఆర్య అన్నారు. శ్రావణవేద ప్రచారోత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలోని ఆర్య సమాజ మందిరంలో 3 రోజుల పాటు జరిగిన శ్రావణ మహా యజ్ఞం వేద ప్రచారకులు పండిట్ ప్రియదత్ శాస్త్రి మంత్రచ్చారణాలతో 3 గంటపాటు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యా సమాజ్ మంత్రి నాగమ్మ, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాం కిషన్, ఎస్సై వెంకటేశ్వర్లు, డాక్టర్ గీత, విశ్వనాథ్, ప్రధానోపాధ్యాయులు కె.నారాయణ, ఓంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో T-SACS భాగం నందు 1-పీపీటీసీటీ, స్టాఫ్ నర్సు-1 పోస్టు కొరకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం వినోద్ కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు. పి.పి.టి.సి.టి పోస్ట్ కు సంబంధించి సైకాలజీ/సోషల్ వర్క్/ సోషియాలజీ/ఆంత్రోపాలజీ/హ్యూమన్ డెవలప్మెంట్/ నర్సింగ్ గ్రాడ్యుయేట్ డిగ్రీ హెూల్డర్, నేషనల్ హెల్త్ ప్రోగ్రాం కింద కౌన్సిలింగ్ విద్యలో ఒక సంవత్సరం అర్హత, జాతీయ ఎయిడ్స్ ఎస్.టి.డి కంట్రోల్ ప్రోగ్రాం (ఎన్ఏసిపి) సౌకర్యం కింద పనిచేసిన అనుభవం ఉండాలన్నారు. లేదా కమ్యూనిటీ సెట్టింగ్స్ అనుభవం ఉండి, 21 నుండి 45 సంవత్సరాల వయసు గల వారు అర్హులని తెలిపారు. స్టాఫ్ నర్స్ పోస్ట్ కు జి ఎన్ ఎమ్ లేదా బిఎస్సి నర్సింగ్ తోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం గలవారై , 21 నుంచి 45 సంవత్సరం లో వయసు గలవారు అర్హులని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు వారి యొక్క రెస్యూమ్స్ ను పత్రిక ప్రకటన నుంచి ఒక వారంలోపు మెడికల్ సూపరింటెండెంట్ కు ఆఫీస్ పనివేళలో ఉదయం 10: 30 గం .నుండి సాయంత్రం 5:00 గం. వరకు సమర్పించగలరని తెలిపారు.

రాష్ట్రీయ బాల అవార్డులకు దరఖాస్తులు

నవ తెలంగాణ - జోగులంబ గద్వాల

2024-2025 సంవత్సరానికి గాను మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో రాష్ట్రీయ బాల అవార్డుల కోసం ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కె.సుధారాణి ఒక ప్రకట నలో తెలిపారు.6 -18 సంవత్సరాల లోపు బాల బాలికలు వివిధ రంగాలలో సృజనాత్మకత, అభ్యాసవాతావరణం, సాంస్కృతిక కళలు, సాహసం, క్రీడలు, సామాజిక సేవ, శాస్త్ర సాంకేతిక, ఇతర రంగాలలో ప్రతిభ చూపిన బాల బాలికలకు బాలశక్తి పురస్కార అవార్డులను అందించనున్నట్లు తెలిపారు. ఈ అవార్డుల కోసం ఈనెల 31వ తేదీలోగా ఆన్లైన్ https://awards. gov. in% వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి తెలియజేశారు.

వీఓఏ లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

వీఓఏ లకు ఉద్యోగ భద్రత కల్పించాలని జిల్లాప్రధాన కార్యదర్శి వీవీ నరసింహ అన్నారు. **జోగులాంబ గద్వాల కేంద్రంలోని** కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ లో పని చేస్తున్న 18,000 మంది రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో కలెక్టర్ ఆఫీస్ ముట్టడికి రాష్ట్ర సిఐటియు, ఐకెపి వీవోఏ ఉద్యోగుల సంఘం పిలుపునిచ్చిందన్నారు. .ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఐకెపి వీవో ఏలకు కనీస వేతనంరూ. 26,000 అమలు చేయాలని, గ్రేడింగ్ తో సంబంధం లేకుండా వేతనాలు ఇవ్వాన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి పది లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. అర్హులైన వివరాలకు పదోన్నతి కల్పించాలన్నారు. గతంలో ఇదే ప్రభుత్వం ఐకెపి వివోలకు హామీ ఇచ్చిన మాట గుర్తు చేస్తున్నాము గత ప్రభుత్వాల లాగ కాకుండా ఈ ప్రభుత్వమైనా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాన్నారు.ఈ కార్యక్రమంలో ఐకెపి వీవోఏల జిల్లా అధ్యక్షులు డ్యాం అంజి జిల్లా కమిటీ సభ్యులు కృష్ణవేణీ ,తులసి, లక్మన్న, తిరుమల్, తిమ్మప్ప, శీను,ప్రకాష్, సురేష్,మహేష్, చంద్రాములు, ఎస్తేర్, వెంకటేష్ వివిధ మండలాల ఐకెపి వీఓలు లు తదితరులు పాల్గొన్నారు.

పత్తి పంట పరిశీలన



నవతెలంగాణ-గట్టు

మండల పరిధిలోని రాయపురం గ్రామంలో పత్తి పంటల పరిశీలించిన ఏవో హనుమంత్ రెడ్డి పరిశీలించారు. ముఖ్యంగా గట్టు రాయపురం గ్రామాలలో పచ్చ పురుగులను లద్దె పురుగులను గుర్తించా మన్నారు. పచ్చ పురుగు నివారణకు లద్దె పురుగు నివారణకు ఏ మామకిన్ బెంజైట్ మరియు కోరాజిన్ పిచికారి చేయవలసిందిగా కోరారు. గట్టు మండల వ్యవసాయ అధికారి,పెంచికలపాడు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి పంటలను పరిశీలించి రైతుల కి సూచించారు.

కాంట్రాక్ట్ అధ్యాపకులకు తక్షణమే రెగ్యులరైజ్ చేయాలి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

యూనివర్సిటీ లల్లో బోధిస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని కాంట్రాక్టు అధ్యాపకులు ప్రభుత్వాన్ని కోరారు.పీజీ సెంటర్ గద్వాలలో కాంట్రాక్ట్ అధ్యాపకులు బుధవారం అంబేడ్కర్ చిత్ర పటానికి రెగ్యులరైజ్ చేయాలని వినతిపత్రం అందజేశారు.కాంట్రాక్ట్ అధ్యాపకులు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా యూనివర్సిటీ లో పనిచేస్తున్న ప్పటికీ కాంట్రాక్ట్ అధ్యాపకులు పట్టించుకోవడం లేదన్నారు, తెలంగాణ వచ్చిన తర్వాత గత బీఆర్ఎస్ ప్రభుత్వం జూనియర్ , డిగ్రీ , పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులను రెగ్యులరైజ్ చేసి యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాంకులను విస్మరించారని వాపోయారు. ఇప్పుడున్న ప్రభుత్వం మా సమస్యను గుర్తించి వెంటనే కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు పెస్కేల్తో కూడిన ఉద్యోగ భద్రతను కల్పించి మమ్మల్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. దీనికి విద్యార్థులు సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ అన్ని అర్హతలు ఉండి చక్కగా బోధిస్తున్న అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయడం అనేది న్యాయమైన డిమాండ్ అన్నారు.కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ,పీజీ సెంటర్ గద్వాల కాంట్రాక్టు-అధ్యపకులు డాక్టర్ మంగళగిరి శ్రీనివాసులు, డా కొప్పుల మహేందర్, డా.గోపీనాథ్‌రాథోడ్, వంగూరి గణేష్, మహమ్మద్ రఫీ, రంగారెడ్డి, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 17 నుంచి జరిగే ప్రజా పాలన

నవతెలంగాణ- ధరూర్



అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు,హెల్త్ కార్డులు జారీ చేసేందుకు సెప్టెంబరు 17 నుంచి ప్రజాపాలన కార్యక్ర మాని సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్నట్టు ధరూర్ రవి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలు, వార్డుల్లో ప్రజా పాలన కార్యక్రమానికి నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారని తెలిపారు. సెప్టెంబరు 17 నుంచి 10 రోజుల పాటు జరిగే ప్రజాపాలన కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర వాప్తంగా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టిపిసిసి గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి తెలిపారు.సచివాలయంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి లతో పాటు సంబంధిత శాఖల అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారని,హెల్త్ డిజిటల్ కార్డుల జారీకి అనుసరించాల్సిన పద్ధతి, హెల్త్ ప్రొఫైల్స్ నమోదుకు చేయాల్సిన వైద్య పరీక్షలు, అందుకోసం వైద్య శిబిరాల నిర్వహణ, రాష్ట్రంలో అందుబాటులో ఉన్న లాబోరేటరీల వివరాల వంటి అంశాలన్నింటినీ పరిశీలించి కార్యాచరణ సంసిద్ధం చేయాలని అధికారులకు సూచించారు

సీఎం సహాయ నిధి చెక్కుందజేత

నవతెలంగాణ- గట్టు



గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండలం పరిధిలోని అరగిద్ద గ్రామానికి చెందిన జయమ్మ శ్రీనివాసులుకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రూ. 60వేల రూపాయల చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు మాజీ ఎంపీపీ విజయ్ మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ రెడ్డి, కృష్ణ గౌడ్, చిన్న గోవిందు, సెద్రిక్, ఆంజనేయులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

29న ధ్యాన్ చంద్ జయంతి

-కలెక్టర్ బి ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జాతీయ క్రీడల దినోత్సవం 2024ను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఫ్లెక్సీను విడుదల చేశారు.ఈ వేడుకలను హాకీ దిగ్గజం స్వర్గీయ మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా 29న ప్రభుత్వ ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా ఉదయం 6.30 గంటలకు ఇండోర్ స్టేడియంలో మేజర్ ధ్యాన్ చంద్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం ద్వారా కార్యక్రమం ప్రారంభమవుతుంది. అనంతరం ఉదయం 6.40 గంటలకు రాష్ట్ర స్థాయి స్వర్ణ పతక విజేతలను సన్మానించనున్నారు.తదుపరి, ఉదయం 6.50 గంటలకు జాతీయ స్థాయి టేక్వాండో రిఫరీగా ఎంపికైన సభ్యునికి సన్మానం నిర్వహించనున్నారు.మరియు, ఉదయం 7.00 గంటలకు బహుమతుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమం ముగింపులో, ఉదయం 7.10 గంటలకు క్రీడా విద్యార్థులు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అధికారి బి.ఎస్ ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

అమరుల స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటస్వామి



నవ తెలంగాణ - జోగులంబ గద్వాల

నాడు అమరులు చిందించిన రక్తంతో విద్యుత్ ప్రైవేటీకరణ విధానాలను నాటి పాలకులు స్వస్తి పలికారని వారి స్ఫూర్తితో నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యుత్ ప్రయివేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు కార్మిక వర్గం ఐక్యంగా ఉండి విద్యుత్ ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక పాత బస్టాండ్ లో విద్యుత్ ఉద్యమంలో అమరులైన పోరాట వీరులకు ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని ప్రజలపై మోపుతున్న అదనపు భారాలను రద్దు చేయాలన్నారు. ప్రభుత్వము ప్రజలకు అండగా నిలబడిన సీపీఐ(ఎం) నాయకులపై ఎన్నో అక్రమ కేసులు పెట్టిందని ఉద్యమాన్ని అణచివేయడానికి అన్ని రకాల నిర్బంధాలను ప్రయోగించిందన్నారు. అయినా సీపీఐ(ఎం) నాయకత్వంలో ప్రజలు ముందుకు వెళ్ళగా నాటి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించకుండా 2000 ఆగస్టు 28న సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన శాంతియుత నిరసన ప్రదర్శనను భగ్నం చేస్తూ పోలీసులు కాల్పులు జరిపారన్నారు ఈ పోలీస్ కాల్పుల్లో సీపీఐ(ఎం) నాయకులు బాలస్వామి, రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి మరణించారన్నారు. వారి అమరత్వంతో ప్రభుత్వం దిగివచ్చి పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించిందన్నారు. నాటి పోరాటం వల్ల తర్వాత 15 సంవత్సరాల వరకు రాష్ట్రంలో ఏ ప్రభుత్వం వచ్చినా విద్యుత్ ఛార్జిలు పెంచలేదన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపంచ బ్యాంక్ విధానాలకు తలొగ్గి విద్యుత్ ను పూర్తిగా ప్రైవేటీకరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు చివరికి వ్యవసాయ మోటార్లకు కెపాసిటర్లు బిగించే స్థాయికి దిగజారారన్నారు. విద్యుత్ ప్రైవేటీకరణ వల్ల వ్యవసాయ పారిశ్రామిక రంగాలు పూర్తిగా వెనకబడతాయని దీనివల్ల ఉద్యోగ ఉపాధి అవకాశాలపై తీవ్ర ప్రభావం ఏర్పడి ఆహార సంక్షోభం ఏర్పడుతుందన్నారు. ప్రజలపై వెచ్చించే విద్యా వైద్యం విద్యుత్ లను ప్రజల ఉత్పాదకతను పెంచే కోణంలో కాకుండా ప్రభుత్వాలు ఆదాయ కోణంలో చూడడం వల్ల వారిపై భారాలు మోపుతున్నారన్నారు నాటి అమరుల స్ఫూర్తితో నేడు విద్యుత్ ను ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పడానికి వ్యతిరేకంగా ప్రజలు సంఘటితంగా పోరాటాలు చేయాలన్నారు సమాఖ్య స్ఫూర్తికి తూట్లు పొడిచే విధంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నదని రాష్ట్రాల అధీనంలో ఉన్న అంశాల పైన కూడా కేంద్రం చట్టాలు చేయడం సరికాదన్నారు. విద్యుత్ ను రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోనే ఉంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యుత్ ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు కార్మిక వర్గం ఐక్యంగా ఉండి పోరాడాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ ,కార్మికులు మజ్జిగ ఆంజనేయులు ,ఎల్లప్ప, వెంకటరాజా, రామాంజనేయులు, గజేంద్ర, విష్ణు, నరేష్ వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలకు 10 లక్షల కానుక



నవ తెలంగాణ- అలంపూర్

ఐదవ శక్తిపీఠం జోగుళాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వారికి బుధవారం కడప జిల్లా కు చెందిన చంద్రమౌళీశ్వర రెడ్డి అనే భక్తుడు 10 లక్షల రూపాయల విలువ చేసే బంగారు (సరస్వతీ) పథకం ను కానుకగ సమర్పించారు. ఈ బంగారు పథకం ను ఆలయ కార్యనిర్వహణాధికారి పురేందర్ కుమార్ కు అందజేశారు.గతంలో కూడా వీరు మహాకాళి, మహాలక్ష్మి బంగారు పథకాన్ని ఇచ్చారని ఆలయ కార్యనిర్వహణాధికారి గుర్తు చేశారు.

నేటి నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు....

- ఎంఈఓ అశోక్ కుమార్..

నవతెలంగాణ -ఇటిక్యాల

నేటి నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించినట్లుబుధవారం ఎంఈఓ అశోక్ కుమార్ తెలిపారు. ఎర్రవల్లి,ఇటిక్యాల మండల స్థాయి క్రీడా పోటీలు జడ్పీహెచ్.ఎస్ చాగాపూర్ పాఠశాలలో నేడు 29 గురువారం ప్రారంభించినట్లు ఎంఈఓ తెలిపారు. మండలాలలోని ప్రతి పాఠశాల నుంచి ఒక్కొక్క క్రీడాం లో ముగ్గురు క్రీడాకారులను ఎంపిక చేసుకొని తీసుకురావాల్సి ఉంటుందన్నారు.క్రీడాంశాల వివరాలు 14, 17 సంవత్సరాల బాలికల, బాలుర విభాగంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ నందు సెలక్షన్స్ నిర్వహించ బడతాయన్నారు. 14 సంవత్సరాల విభాగం వయస్సు 1-1-2011, 17 సంవత్సరాల విభాగంలో వయస్సు 1-1-2008 తర్వాత ఉండాలి. పాఠశాల పేరును బుధ వారం నుండే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. గురువారం ఉదయం 9 గంటలకు చాగాపూర్ హైస్కూల్ కు విద్యార్థులు చేరుకోవాలని ఎంఈఓ తెలిపారు.

నేడే మండల స్థాయి స్కూల్ గేమ్స్.

నవతెలంగాణ ధరూర్

68వ ఎస్ జి ఎఫ్ ఐధరూర్ మండల స్థాయి కబడ్డీ ,ఖోఖో, వాలీబాల్ క్రీడా పోటీలు మరియు ఎంపికలు ఈనెల 29న ధరూరు మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ ఆవరణం లో నిర్వహించడం జరుగుతుందని ఎంఈఓ సురేష్ ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఈ పోటీలలో మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, కేజీబీవీ గురుకుల ఉన్నత పాఠశాలలవిద్యార్థులు హజరుకావాలని తెలిపారు. ఈ పోటీలు అండర్ 14బాల బాలికలు అండర్ 17 బాలబాలికలకు నిర్వహించడం జరుగుతుంది పూర్తి వివరాలకు మండల కన్వీనర్ వి శ్రీనివాసులు సంప్రదించాలని 29వ తేదీ ఉదయం 9:30 లోపు ధరూర్ జడ్పీహెచ్ఎస్ గ్రౌండ్స్ లో రిపోర్ట్ చేయాలన్నారు ధరూర్ మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విధిగా విద్యార్థులు పాల్గొన విధంగా చూడాలని అలాగే మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొనాలని వారు తెలిపారు

చలో ఎస్‌పీడీ కార్యాలయం

నవతెలంగాణ- ధరూర్

ఉర్దూ, మోడల్ స్కూల్ హాస్టల్స్ నాన్ టీచింగ్ వర్కర్ల కు బేసిక్ పే అమలుకై .కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సి హనుమంతు ఐఎఫ్‌టీయూ గద్వాల జిల్లా అధ్యక్షులు ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ అన్నారు. ధరూర్ మండల కేంద్రంలోని బుధవారం కస్తూర్బా పాఠశాలలో కరపత్రాలు విడుదల చేశారు. జిల్లాలోని మండల కేంద్రాల్లో ఉన్న కేజీబీవీ హాస్టల్లో సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ హాస్టల్లో విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ తక్కువ వర్కర్ల తో పనిచేస్తున్న వర్కర్లు అనేక ఇబ్బందులు పడుతూ తక్కువ వేతనాలకు పని చేస్తున్నారన్నారు. ప్రభుత్వ హాస్టల్లో పనిచేస్తున్న పర్మనెంట్ వర్కర్ల జీతాలతో సమానంగా వేతనాలను ఇవ్వకుండా సుప్రీంకోర్టు తీర్పును పక్కనపెట్టి కస్తూర్బా ఉర్దూ మోడల్ స్కూల్ నాన్ టీచింగ్ వర్కర్లతో వెట్టి చేయించుకుంటున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఖండించారు. వీరికి జీవో అంటూ లేకుండా పే స్కేల్ జీవో లేకుండా ఈఎస్ఐ పీఎఫ్ పని భద్రత ఏవి వర్తించకుండా ప్రభుత్వము పనిచేయించు కుంటుందన్నారు. తక్షణమే కస్తూర్బా హాస్టల్ లో ఖాళీగా ఉన్న వర్కర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాల జీవో ప్రకారంగా 18 వేల నుండి 26వేల వరకు వేతనాలను ఇవ్వాలన్నారు. 60 సంవత్సరాల వయసు కలిగిన వారిని తొలగించిన వారికి ఐదు లక్షల రూపా యలను చెల్లించాలని డిమాండ్ చేశారు.హాస్టల్లో వంట పాత్రలు సిబ్బందికి సరిపడిన సౌకర్యాలను రక్షణను కల్పించాలని తదితర డిమాండ్లతో రాష్ట్రంలో ఉన్నఅన్ని హాస్టల్ వర్కర్ల తో హైదరాబాద్ ఎస్‌పిడి కార్యాలయం కార్యక్రమం ధర్నాకు హాస్టల్ వర్కర్లందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



వలస కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ



నవతెలంగాణ- గట్టు

గట్టు మండల పరిధిలోని సల్కాపురం గ్రామ చివరలో గుట్ట దగ్గర భారత్ మాల ఆరు రహదారుల రోడ్డు నిర్మాణంలో భాగంగా మెగా కంపెనీ సంబంధించిన సబ్ కాంట్రాక్టర్ ఏవిపి ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ క్రషర్ ఏర్పాటుచేసి బ్లాస్టింగ్ ద్వారా తవ్వకాలు చేస్తున్నారన్నారు. సోమవారం బ్లాస్టింగ్ ద్వారా తవ్వకాలు చేయగా పేలుడు దాటికి రాళ్ల మీద పడి మధ్యప్రదేశ్ కు చెందిన విజయ్ కుమార్ సింగ్ అనే వలస కార్మికుడు మృతి చెందారన్నారు.ఇక్కడ దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వలస కార్మికులు వందల సంఖ్యలో పనిచేస్తున్నారని తెలిపారు. వీరికి 1979 అంతరాష్ట్ర వలస కార్మికుల చట్టం ఎక్కడ అమలు చేయడం లేదన్నారు. కార్మికులకు పని ప్రదేశాలలో సరైన సౌకర్యాలు లేవని దీనిద్వారా చాలా రకరకాల ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు.వీటిపైన అధికారులు సరైన దృష్టి పెట్టకపోవడంతో ఇటువంటి పరిణామాలు సంభవిస్తున్నాయన్నారు. ఈ ప్రాంతంలో బ్లాస్టింగ్ చేయడం వల్ల పెద్ద పెద్ద బండ రాళ్లు వ్యవసాయ పొలాలలో పడుతున్నాయని అక్కడ రైతులు భయాందోళన గురవుతున్నారన్నారు. అలాగే జోకన్గట్టు అనే గ్రామం లో ఇండ్లు బ్లాస్టింగ్ దాటికి క్రాకులు ఇచ్చాయని గ్రామస్తులు ఎంత మొత్తుకున్నా వారి మాటలను ఏవిపి కంపెనీ యజమానం పట్టించుకోవడంలేదన్నారు. పక్కలనే వైకుంఠధామం ఉంది బ్లాస్టింగ్ దాటికి అతి దెబ్బ తిన్నదని ఇప్పటికే చుట్టూ పక్కల గ్రామస్తులు భయాందోళనలకు గురవుతున్నారని దీనిపైన అధికార యంత్రంగం సమగ్రమైన విచారణ చేసి బ్లాస్టింగ్ సంబంధించి అనుమతులు ఉన్నాయా లేవా అనే దానిపై గతంలో ఎన్నో సందర్భంగా పత్రిక ద్వారా అక్రమంగా బ్లాస్టింగ్ చేస్తున్నారని పేపర్లకు రావడం జరిగిందని కాబట్టి మరణించిన వలస కార్మికుల కుటుంబాన్ని ఆదుకొని ఏవిపి క్రషర్ పైన సమగ్రంగా విచారణ చేసి చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వి.వి నరసింహ కోరారు. గ్రామస్తులు నరసింహ,వీరేషు, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనం ఢీ : ఇద్దరు మృతి

నవతెలంగాణ -పెద్దమందడి

ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనం ఢీకొని ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన బుధవారం పెద్దమందడి మండలంలోని పామిరెడ్డిపల్లి గ్రామ స్టేజ్ వద్ద చోటుచేసుకుంది. గ్రామస్తుల వివరాల ప్రకారం వనపర్తి డిపోకి చెందిన ఆర్టీసీ బస్సు వనపర్తి నుంచి గణపురం మీదగా మహబూబ్‌నగర్ వెళ్తుండగా పామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బోయ అశోక్, బోయ చందు ద్విచక్ర వాహనంపై వనపర్తికి వెళ్తుండగా ఎదురెదురుగా ఢీకొన్నారు. దీంతో బోయ అశోక్, బోయ చందుకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. దీంతో గ్రామ యువకులు దాదాపు నాలుగు గంటల పాటు ధర్నా నిర్వహించారు. వెంటనే వనపర్తి డీఎస్పీ , కొత్తకోట సిఐ, పెద్దమందడి ఎస్ఐ పోలీస్ సిబ్బందితో ప్రమాద స్థలానికి చేరు కున్నారు. మృతుల కుటుంబాలను ఆదుకోవాలంటూ గ్రామస్థులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకునేలా చూస్తామన్నారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా : మాజీ ఎమ్మెల్యే

కల్వకుర్తి టౌన్ : పార్టీ కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. మండలంలోని మార్చాల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో రామస్వామి అనే పార్టీ కార్యకర్త మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఆయన బుధవారం సాయంత్రం గ్రామానికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఐదు వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని చెప్పారు. ప్రభుత్వం ఎన్నికల ముందు నిచ్చిన హామీలను సక్రమంగా అమలు చేయడం లేదని విమర్శించారు. అనంతరం రైతు బీమా పథకం ద్వారా మంజూరైన ఐదు లక్షల చెక్కును కుటుంబ సభ్యులకు వేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ లు విజయ్ గౌడ్, బాలయ్య, మాజీ వైస్ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, మాజీ ఎంపీటీసీ సంతోష మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ మదన్మోహన్రావు, పార్టీ నాయకులు డొక్కా లింగం పాల్గొన్నారు.

బిజినేపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ

బిజినేపల్లి : మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ జిల్లా ఎస్పీ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ లో రికార్డులను పరిశీలించి క్రైమ్ రేటును తెలుసుకున్నారు. మండలంలోని దొంగతనాలను మరియు రోడ్డు ప్రమాదాలను జరగకుండా ప్రతిరోజు పోలీసులు పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో డిఎస్పి శ్రీనివాసులు, సిఐ కనకయ్య గౌడ్, స్థానిక ఎస్సై నాగ శేఖర్ రెడ్డి ,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అనిల్ రెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు

నవతెలంగాణ - ఊరుకొండ

ప్రజాసేవే లక్ష్యంగా అనునిత్యం బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న ఊరుకొండ మండలం జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బుధవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు, ఇప్పపాడు మాజీ సర్పంచ్ కుమ్మగొని వెంకటయ్య గౌడ్, వార్డు సభ్యులు జంగయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు వారి నివాసానికి వెళ్లి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు.. ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఘనంగా ఉట్ల పండుగ

నవతెలంగాణ- వంగూరు

శ్రీ గెలోలాంబ మాత బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా బుధవారం చివరి రోజు వివిధ రకాల వేషాధారణతో శ్రీకృష్ణుడు బలరామునిచ్చే ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారి బాల బాలికలచే వివిధ రంగులతో గోపికలు శ్రీకృష్ణుని వేషాధారణతో భక్తులకు కనుల పండుగగా చిన్నారుల వేషధారణలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. బలరాముడు శ్రీకృష్ణుని వేషాధారణతో యాదవులచే ఉట్లు కొట్టి ముగి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ భక్తులు పాల్గొన్నారు.